https://prajapratibha.com

RNI : APTEL 2013/54721

# ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ప్రజా పక్షం

తెలుగు దినపత్రిక

సంపుటి: 13 | సంచిక: 264 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల: రూ.5.00 | పేజీలు: 11

ఆంధ్రప్రదేశ్ | Published from Andhra pradesh & Telangana | మంగళవారం, జూన్ 2, 2026



**సుప్రీంకోర్టుకు కొత్త ఊపు..!**

- ఐదుగురు కొత్త న్యాయమూర్తుల నియామకం

02 లో..

## పశ్చమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు



- ఆమెరికా దళాల దాడులతో మొదటికొచ్చిన వ్యవహారం

**వాషింగ్టన్,జూన్1(ప్రజా ప్రతిభ):** శాంతి ఒప్పందం ఓ కొలిక్కి వచ్చిందనుకొనేలోపే పశ్చిమాసియా మళ్లీ పేలుళ్లతో దద్దరిల్లింది. అమెరికా దళాలు ఇరాన్ లోని గురుక్ నగరం, ఖేష్మ్ ద్వీపంలోని సైనిక లక్ష్యాలపై దాడులు చేశాయి. ఆత్మరక్షణ కోసం ఈ దాడులు చేపట్టినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. అంతర్జాతీయ జలాలపై ప్రయాణిస్తున్న తమ ఎంక్యూ1 డ్రోన్‌ను

మిగతా 2లో..

## మేలో రికార్డు స్థాయిలో తిరుమలకు భక్తులు



- శ్రీవారిని దర్శించుకున్న 25,46,168 మంది భక్తులు
- రూ.120.28 కోట్ల ఆదాయం సమకూరినట్లు టిటిడి వెల్లడి

**తిరుమల,జూన్1(ప్రజా ప్రతిభ):** తిరుమలలో మే నెలలో రికార్డు స్థాయిలో భక్తులు కలియుగదైవం శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ యేడాది ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు దర్శనం కోసం తిరుమలకు వచ్చారు. మే మాసంలో రికార్డు స్థాయిలో తిరుమల శ్రీవారిని భక్తులు దర్శించు కున్నారు. వేసవి సెలవులు కావడం,

మిగతా 2లో..

## నేను సీఎంను కాను.. ప్రజా సేవకుడిని



- తమిళనాడు సీఎం విజయ్

**తమిళనాడు,జూన్1(ప్రజా ప్రతిభ):** తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త అధ్యాయాన్ని లిఖించి, ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన తమిళగ వెట్రి కజగం అధినేత, దళపతి విజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తానేమీ ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిని కానని, కేవలం ప్రజా సేవకుడిని మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలు తనను ఒక ముఖ్యమంత్రిలా కాకుండా

మిగతా 2లో..




# రాష్ట్రంలో అలజడుల సృష్టికి వైసిపి కుట్రలు

- నంద్యాలలో వైఎస్ విగ్రహం ధ్వంసం చేసింది వైసీపీ కార్యకర్తే
- విద్వేషాలు రగిల్చేలా వైసీపీ వివాదాలు సృష్టిస్తోంది
- సంక్షేమంలో ప్రజా ప్రభుత్వానికి సాటి లేదు
- కూటమి వచ్చినప్పటి నుంచి రూ.65,887 కోట్ల మేర పెన్షన్ల పంపిణీ
- పీఎం సేతు ద్వారా ఏపీ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ
- విశాఖ రైల్వే జోన్‌తో రాష్ట్ర ప్రజల కల సాకారం
- తుని పేదల సేవలో కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

**తుని,జూన్1(ప్రజా ప్రతిభ):** కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలనా యజ్ఞం చేస్తుంటే వైసీపీ నేతలు రాక్షసుల్లా ఆటంకం కలిగిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో విద్వేషాలు రగిల్చేందుకు అడుగడుగునా వైసీపీ కుట్రలకు, కుతంత్రాలకు పాల్పడుతోందని సీఎం అన్నారు. ఈ అంశాన్ని ప్రజలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

ఇటీవల రాష్ట్రంలో జరిగిన కొన్ని ఘటనల్ని ప్రస్తావిస్తూ వైసీపీ నేతల డ్రామాలను ఎండగట్టారు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం చామవరంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రజా వేదిక సభకు హాజరై ప్రసంగించిన సీఎం వైసీపీ చేస్తున్న కుట్రలను ప్రజల ముందు ఉంచారు. ఆ పార్టీ నేతలు ఫ్రస్ట్రేషన్ తో ప్రతీ అంశాన్నీ వివాదం చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."గత పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు రాత్రీ పగలు శ్రమిస్తున్నాం. వైసీపీ ఇంకా విధ్వంసాన్ని కొనసాగిస్తోంది. సుపరిపాలన చూసి ఓర్వలేక గొడ్డలి పార్టీ కుట్రలు కుతంత్రాలు చేస్తోంది. వివేకానంద రెడ్డిని హత్యచేసి తొలుత గుండెపోటు అన్నారు. గొడ్డలితో నరికి చంపి డ్రామాలు ఆడారు. ఒక్క ఛాన్స్ అని మోసం చేసి కోడికత్తి, గులకరాయి నాటకాలు వేశారు. ఇటీవల జరిగిన కొన్ని ఘటనల్ని ప్రజలు తెలుసుకోవాలి.

పాలన వైకుంఠపాళి కాకూడదన్నదే మా విజ్ఞప్తి. గత పాలకులు ఐదేళ్ల పాటు ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు.

మిగతా 2లో..

## ఉద్యోగుల పదవీ విరమణ 62 ఏళ్లకు పెంపు

**దస్త్రంపై సంతకం చేసిన సిఎం చంద్రబాబు**

**అమరావతి,జూన్1(ప్రజా ప్రతిభ):** రాష్ట్రంలో15 వేల మంది ఉద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ప్రభుత్వ రంగ సంస్థలు, గురుకుల, సొసైటీ పాఠశాల ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 నుంచి 62 ఏళ్లకు పెంచేందుకు రంగం సిద్ధమైంది. అందుకు సంబంధించిన దస్త్రానికి ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. త్వరలోనే క్యాబినెట్‌కు పంపే అవకాశం ఉంది. ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వేలాది మంది ఉద్యోగులకి ఊరట లభించిందని ఆయా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌తోపాటు అధికారులకు ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్ కృతజ్ఞతలు తెలిపారు.



## రెండేళ్ల వెన్నుపోటు పాలనపై వైఎస్సార్సీపీ పోరు బాట

- "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో పోస్టర్, బుక్ లెట్ ఆవిష్కరణ
- నిరసల్లో ప్రజలు, మేధావులు, పథకాల బాధితులు భారీగా పాల్గొనాలి
- 4వ తేదీ మండల కేంద్రాల్లో నిరసనలు, 8,9న టౌన్ హాల్ చర్చలు
- పార్టీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపు

**తాడేపల్లి,జూన్1(ప్రజా ప్రతిభ):** రాష్ట్రంలో రెండేళ్లుగా జరుగుతున్న వెన్నుపోటు పాలనతో ప్రజలు విసిగిపోయా రని, అయినా ప్రభుత్వం నిస్సిగ్గుగా అబద్ధాలతో డైవర్షన్ రాజకీయాలకు

మిగతా 2లో..



## మెగా డీఎస్సీ స్పోర్ట్స్ కోటాపై ఆరోపణలు

- ఆరోపణలు అవాస్తవమన్న ప్రభుత్వ కార్యదర్శి జైన్

**అమరావతి,జూన్1(ప్రజా ప్రతిభ):** మెగా డీఎస్సీ 2025 నియామకాల్లో స్పోర్ట్స్ కోటాపై వస్తున్న ఆరోపణలు అవాస్తవ మని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ స్పష్టం చేశారు. దీనిపై వస్తున్న ఆరోపణలను ఆయన

మిగతా 2లో..



**సంస్థ సీఈవో రాబిన్ ఖుదాను కోరిన లోకేశ్**

**ముంబైలో ఎయిర్ ట్రంక్ సీఈవోతో లోకేష్ భేటీ**

## విశాఖపట్నంలో ఎయిర్ ట్రంక్ క్యాంపస్ ఏర్పాటు

**ముంబై, జూన్1(ప్రజా ప్రతిభ):** విశాఖపట్నంలో ఎయిర్ ట్రంక్ క్యాంపస్ ఏర్పాటు చేయాలని ఆ సంస్థ సీఈవో రాబిన్ ఖుదాను ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కోరారు. సోమవారం ముంబయిలో ఎయిర్ ట్రంక్ సీఈవోతో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు విశాఖపట్నం అన్ని విధాలా అనుకూలత కలిగి ఉందని ఆయనకు మంత్రి లోకేష్ వివరించారు. అలాగే డేటా సెంటర్ హబ్‌గా విశాఖపట్నం వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఏఐ, డేటా హైపర్ స్కేల్ హబ్‌గా విశాఖ నగరం ఆవిర్భవిస్తోందన్నారు. విశాఖపట్నంలో గూగుల్ ఏఐ హబ్, రిలయన్స్ ఏఐ డేటా సెంటర్, అదానీ కనెక్స్ తదితర ప్రధాన ప్రాజెక్టుల పనులు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయని రాబిన్ ఖుదాకు మంత్రి లోకేష్ సోదాహరణగా వివరించారు. విశాఖపట్నం నగరంలో 6 గిగావాట్ల డేటా సెంటర్లను ఏర్పాటు చేయాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఎయిర్ ట్రంక్ సీఈవోకు లోకేష్ స్పష్టం చేశారు. మల్టీ - గిగావాట్ ఏఐ మౌలిక సదుపాయాలు, సంపూర్ణ ఎకో సిస్టమ్ అభివృద్ధిపై తాము దృష్టి సారించామన్నారు. ఎయిర్ ట్రంక్ ఫ్యూచర్ క్యాంపస్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలని ఆ సంస్థ సీఈవో రాబిన్ ఖుదాకు మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. భారతదేశంలో మరే ఇతర ప్రాంతాల్లో లేని కనెక్టివిటీ, మౌలిక సదుపాయాలు తమ వద్ద అందుబాటులో ఉన్నాయని రాబిన్ ఖుదాకు లోకేష్ చెప్పారు. డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్ కోసం రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు కూడా తమ వద్ద సిద్ధమవుతున్నాయని చెప్పారు. ప్రఖ్యాత హైపర్ స్కేల్ డేటా సంస్థ ఎయిర్ ట్రంక్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో డేటా సెంటర్లను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.




## ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ

- రైల్వే జోన్ కల సాకారమయ్యింది
- రైల్వేజోన్ రాకతో ఉత్తరాంధ్రకు మహర్దశ
- ఇచ్ఛాపురం సంబరాల్లో కేంద్రమంత్రి రామ్మోహన్

**శ్రీకాకుళం,జూన్1(ప్రజా ప్రతిభ):** ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కోరిక.. రైల్వే జోన్ సాకారమైందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఎన్నో పోరాటాల ఫలితమే దక్షిణ కోస్తా రైల్వే అని తెలిపారు. విశాఖ రైల్వేజోన్ ఏర్పాటుపై ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్ వద్ద నిర్వహించిన సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త జోన్ ఏర్పాటుతో లక్షలమంది ప్రయాణికులకు లబ్ది చేకూరుతుందన్నారు.

మిగతా 2లో..

- పడవ ప్రయాణం నుండి పక్కా జీవో వరకు..
- 24 గంటల్లోనే గోదావరి రూపురేఖలు మార్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన
- ఆర్టీజీఎస్ తరహా కంట్రోల్ రూమ్‌తో నదులపై లైవ్ మానిటరింగ్
- ప్రతి 15 రోజులకు టాస్క్ ఫోర్స్ మీటింగ్.
- మాటల్లేవ్.. ఓన్లీ యాక్షన్..డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పీడ్
- గోదావరి మాతకు కాలుష్య విముక్తి.. డిప్యూటీ సీఎం సంకల్పానికి మంత్రి దుర్గేష్ కృతజ్ఞతలు!



## నదుల కాలుష్యానికి 'టాస్క్ ఫోర్స్'తో శాశ్వత చెక్..

**పవన్ కళ్యాణ్ పర్యటనతో పరిశ్రమల వ్యర్థాలకు బ్రేక్**

**నిడదవోలు,జూన్1(ప్రజా ప్రతిభ):** కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని..." ప్రత్యేకించి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాటల్లో రాజీ పడరు.. చేతల్లో ఆలస్యం చేయరు..ఈ క్రమంలోనే ఆయన రెండు రోజుల రాజమహేంద్రవరం పర్యటన దశాబ్దాల కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ కొనియాడారు. పరిశ్రమల లాభాల కంటే.. ప్రజల ఆరోగ్యమే పరమావధిగా భావించిన ప్రజా నాయకుడు జనసేనాని పవన్ కళ్యాణ్ అని మంత్రి దుర్గేష్ అన్నారు. కేవలం వచ్చే పుష్కరాల కోసమే కాదు.. రాబోయే తరాల పర్యావరణ

మిగతా 2లో..

## జూన్ 7 నుంచి 21 వరకు యోగా కార్యక్రమాలు

- రెండున్నర లక్షల మందిని భాగస్వాములను చేస్తాం
- వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి

**అమరావతి,జూన్1(ప్రజా ప్రతిభ):** ఏపీలో జూన్ 7 నుంచి 21 వరకు యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఈ సారి 2.5 లక్షల మందిని యోగా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని సీఎం చంద్రబాబు సూచించినట్లు చెప్పారు. రాష్ట్రంలో సర్టిఫైడ్ యోగా సాధకులను తయారు చేయాలని, వెస్ట్రన్ బైపాస్‌లో 25 వేల మందితో యోగా కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్లు



తెలిపారు. పొదుపు చర్యల్లో భాగంగా 30 రోజుల నుంచి 15 రోజులకు కుదించినట్లు తెలిపారు. జూన్ 21న ప్రధాన యోగా కార్యక్రమం వెస్ట్రన్ బైపాస్ రోడ్డుపై నిర్వహించాలనే దానిపై ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ఎన్టీఆర్ జిల్లాలో పోలీసులు, బీఆర్ అంబేద్కర్ కోనసీమలో రైతులు, కృష్ణా జిల్లాలో లారీ ఓనర్ల అసోషియేషన్ ద్వారా యోగా చేయాలని

మిగతా 2లో..

## పశ్చమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

మొదటిపేజీ తరువాయి..

కూల్చివేయడం, ఇతర దుందుడుకు చర్యలకు ప్రతిస్పందనగానే తాము ఈ దాడి చేసినట్లు వెల్లడించింది. తమ దాడిలో ఇరాన్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ, గ్రౌండ్ స్టేషన్, రెండు అటాక్ డ్రోన్లు ధ్వంసమైనట్లు పేర్కొంది. వీటి నుంచి తమ యుద్ధ నౌకలకు ముప్పు పొంచి ఉన్నట్లు తెలిపింది. సిరిక్ ద్వీపంలోని టెలికామ్ టవర్స్‌పై అమెరికా దాడి చేసిందని ఇరాన్ ఐఆర్‌జీసీ వెల్లడించింది. దీనికి ప్రతిగా అగ్రరాజ్యం దాడికి వాడిన ఎయిర్‌బేస్‌ను తాము లక్ష్యంగా చేసుకొన్నామని ప్రకటించింది. ఐఆర్‌జీసీ ఏరోస్పేస్ ఫ్లైటర్స్ ప్రతిదాడి చేశారని తెలిపింది. కానీ, ఏ బేస్‌పై దాడి చేశారో మాత్రం వెల్లడించలేదు. అయితే అంతకు కొన్ని గంటల ముందు కువైట్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ దాడులను గుర్తించి యాక్టివేట్ అయినట్లు వార్తలొచ్చాయి. హర్మూజ్‌ను నియంత్రించాలంటే ఇరాన్ ఖేష్మ్ మిసైల్ సిటీని కూడా ధ్వంసం చేయడం అమెరికాకు చాలా ముఖ్యం. ఇక్కడ అండర్‌గ్రౌండ్ సిటీలో యాంటీ షిప్ క్రూజ్ క్షిపణులు ఉన్నాయి. జలసంధిలోని నౌకలను లక్ష్యంగా చేసుకోవడం కోసం వీటిని వాడతారు. గడా 380, హెచ్‌వై-2 సిల్క్‌వార్మ్‌ను ఇరాన్ ఇక్కడ సిద్ధంగా ఉంచింది. ఇక బాలిస్టిక్ క్షిపణుల్లో 800 కిలోమీటర్ల రేంజ్ ఉన్న ఖియామ్-1, ఖైబర్ షెకన్, ఘద్ర, ఎమాద్ మిసైల్స్‌ను భద్రపర్చింది. వీటితోపాటు వేగంగా దాడి చేసే స్పీడ్‌బోట్స్, తీరప్రాంత క్షిపణి బ్యాటరీలు కూడా ఉన్నాయి.

## మేలో రికార్డు స్థాయిలో తిరుమలకు భక్తులు

మొదటిపేజీ తరువాయి..

విద్యాసంస్థలకు విరామం రావడంతో దేశవిదేశాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టీటీడీ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, ఈ ఏడాది మే నెలలో తిరుమలలో రికార్డు స్థాయి దర్శనాలు, కానుకలు, తలనీలాలను భక్తులు సమర్పించారు. మే మాసంలో తిరుమల శ్రీవారిని 25,46,168 మంది భక్తులు దర్శించుకున్నారు. సాధారణ రోజులతో పోలిస్తే వేసవిలో తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఈ ఏడాది మే నెలలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ, స్వామివారిపై ఉన్న భక్తి శ్రద్ధలతో భక్తులు భారీగా తిరుమలకు తరలి వచ్చారు. భక్తుల రద్దీకి అనుగుణంగా టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. సర్వదర్శనం భక్తులకు గంటల తరబడి వేచి ఉండే పని లేకుండా కంపార్ట్‌మెంట్‌లలో నిరంతరం తాగునీరు, పాలు, అన్నప్రసాదాల పంపిణీని నిరంతరాయంగా కొనసాగించారు. శ్రీవారిపై భక్తులు తమకున్న అపారమైన భక్తిని కానుకల రూపంలో చాటుకున్నారు. మే నెలలో స్వామివారికి రూ.120.28 కోట్ల ఆదాయం లభించింది. తిరుమల చరిత్రలో ఒకే నెలలో ఈ స్థాయి ఆదాయం రావడం భక్తుల అచంచల విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తోంది. నగదు రూపంలోనే కాకుండా భక్తులు పెద్దఎత్తున బంగారం, వెండి ఆభరణాలను కూడా హుండీలో సమర్పించారు. స్వామివారికి భక్తులు తలనీలాలు సమర్పించారు. మే నెలలో 12,29773 మంది భక్తులు తలనీలాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతిరోజు వేలాది మంది భక్తులు.. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. స్వామి వారి దర్శనానికి ముందుగా భక్తులు తలనీలాలు సమర్పిస్తారు. ఈ ఏడాది తలనీలాలను భక్తులు రికార్డు స్థాయిలో సమర్పించారు. మే మాసంలో 12,43,063 మంది భక్తులు స్వామి వారికి తలనీలాలు ఇచ్చారు. మే 1 నుంచి మే 27వ తేదీ వరకు శ్రీవారికి మొక్కుల రూపంలో భక్తులు తననీలాలు సమర్పించుకున్నారు. ఈ మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వెల్లడించింది.

## నేను సీఎంను కాను.. ప్రజా సేవకుడిని

మొదటిపేజీ తరువాయి..

సొంత సోదరుడిలా గుండెల్లో పెట్టుకుని ఆదరించారని భావోద్వేగానికి లోనయ్యారు. తమ ప్రభుత్వం ప్రజలకు ఎల్లప్పుడూ మంచి మాత్రమే చేస్తుందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

ఇదే సమయంలో తన ప్రభుత్వంపై వస్తున్న రాజకీయ విమర్శలపై సీఎం విజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సాధారణంగా కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి కనీసం ఆరు నెలల సమయం ఇచ్చి, ఆ తర్వాత విమర్శలు చేస్తామని చెప్పిన విపక్షాలు.. కనీసం ఆరు రోజులు కూడా ఓపిక పట్టలేకపోయాయని మండిపడ్డారు. పదవిలోకి వచ్చిన ఆరో రోజు నుంచే తమపై బురదజల్లడం ప్రారంభించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయంగా ఎదుర్కోలేక చివరకు తన డ్రెస్సింగ్ స్టైల్‌ను కూడా విమర్శిస్తున్నారని, తాను బ్లాక్ అండ్ వైట్ దుస్తుల్లో ఉంటే తప్పేంటని విపక్షాలను నిలదీశారు. తనను ఎంజీఆర్ లాంటి మహోన్నత నాయకుడితో పోల్చవద్దని విజయ్ విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులోనూ తమిళనాడు రాజకీయాల్లో తమిళగ వెట్రి కజగం, ద్రావిడ మున్నేట్ర కజగం మధ్యే అసలైన పోటీ ఉంటుందని ఆయన జోస్యం చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమకు పూర్తి మెజారిటీ అందించి.. స్థిరమైన, బలమైన ప్రభుత్వాన్ని అందించాలని సీఎం విజయ్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## రెండేళ్ల వెన్నుపోటు పాలనపై వైఎస్సార్సీపీ పోరు బాట

మొదటిపేజీ తరువాయి..

దిగుతోందని వైఎస్సార్సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో పోస్టర్, బుక్ లెట్ ను సజ్జల రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం నిరసన కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. రెండేళ్లుగా . ఎలాంటి జంకూ బొంకూ లేకుండా బరితెగించి, చట్టాన్ని పూర్తిగా వాడుకుని, వ్యవస్థలన్నింటినీ తమ ప్రయోజనాలకు అనుకూలంగా మార్చేశారు. ఓవైపు అవినీతి విచ్చలవిడిగా జరుగుతోంది. ప్రతీ ఒక్కరూ క్యూఆర్ కోడ్‌తో ఫోన్లలో "వెన్నుపోటుకు రెండేళ్లు" బుక్ లెట్, పోస్టర్లు డౌన్ లోడ్ చేసుకునే అవకాశం ఉంది. కాబట్టి రాష్ట్ర ప్రజలు దీన్ని డౌన్ లోడ్ చేసుకుని, వాస్తవాలు తెలుసుకోవాలని కోరుతున్నాం. అలాగే ప్రజల వైపు నుంచి సూచనలు, సలహాలు ఉన్నా స్వీకరిస్తాం. ఈ క్యూఆర్ కోడ్ తో పోస్టర్లు డౌన్ లోడ్ చేసుకుని, మీ చుట్టు పక్కల ఉండే వారితో చంద్రబాబు సుపుత్రుడు విద్యామంత్రి మాత్రం దీనిపై ఉలకడు, పలకడు. మేం ప్రశ్నిస్తుంటే ఇసుక, బైజూస్ అని డైవర్షన్ పాలిటిక్స్ మొదలుపెట్టారు. రాష్ట్రంలో కోటీ 47 లక్షల బాధిత కుటుంబాలు ఉన్నాక వారు రేపైనా తీర్పు ఇచ్చారు. కానీ వారిని గందరగోళ పరిచేందుకు జరుగుతున్న ప్రయత్నాల్ని అడ్డుకునేలా వైఎస్సార్సీపీ నిరసన కార్యక్రమాలు చేపట్టబోతోంది.

## ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ

మొదటిపేజీ తరువాయి..

రైల్వేను అభివృద్ధి చేస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందన్న ఉద్దేశంతోనే కృషి చేసినట్లు చెప్పారు. 'రైల్వే జోన్ కోసం పార్లమెంట్‌లో నిరంతరం మాట్లాడా. ఇచ్ఛాపురం బ్రిడ్జి సమస్యకు కూటమి ప్రభుత్వంలోనే పరిష్కారం లభిస్తుంది. బ్రిడ్జి మాత్రమే కాకుండా అండర్ బ్రిడ్జిపైనా దృష్టి సారిస్తాం. ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌ను రూ.12 కోట్లతో అభివృద్ధి చేస్తున్నాం.

ఇచ్ఛాపురం అంటే మూలన ఉండేది కాదు.. ముఖ ద్వారం కాబోతోంది. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుకు ఉత్తరాంధ్ర ప్రజల తరఫున ధన్యవాదాలు అని రామ్మోహన్ నాయుడు అన్నారు. విశాఖ జోన్ కోసం పార్లమెంట్‌లో అనేక పర్యాయాలు పోరాడానని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. రైల్వే జోన్ సాధన కోసం ఆ రోజుల్లో ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌లో దీక్ష చేపట్టినట్లు గుర్తుచేశారు. నేడు కేంద్ర మంత్రిగా ఉండి దక్షిణ కోస్తా రైల్వే జోన్ సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నేటి నుంచి విశాఖపట్నం నుంచి పరిపాలన ప్రారంభమైందన్నారు. 'కొత్త రైల్వేజోన్ ద్వారా ఇక నుంచి మన సమస్యలను మనం తీర్చుకోగలం' అని తెలిపారు. ఇచ్ఛాపురం మండలం ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతం ఏ.ఎస్ పేట వద్ద సౌత్ కోస్ట్ రైల్వేజోన్ స్వాగత బోర్డును కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ప్రభుత్వ విప్ అశోక్ సోమవారం ఆవిష్కరించారు. కొబ్బరికాయ కొట్టి, జోన్ ప్రారంభోత్సవానికి గుర్తుగా మొక్కను నాటారు. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ.. 'గతంలో స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు కృషి చేశారు. 12 సంవత్సరాలుగా నా భుజాలపైన సమస్యను వేసుకొని పోరాడి రైల్వే జోన్‌ను సాధించా' అని చెప్పారు. ఈ సరికొత్త రైల్వే జోన్ ప్రారంభం నేపథ్యంలో తెలుగు ప్రజలకు, ఆంధ్ర రాష్ట్రానికి, శ్రీకాకుళం జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే బలమైన లీడర్ ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు శ్రీకాకుళం జిల్లా ప్రజల తరఫున కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్రంలో అలజడుల సృష్టికి వైసిపి కుట్రలు

మొదటిపేజీ తరువాయి..

కూటమి అధికారంలోకి వచ్చాకే 241 కోర్టు కేసులు పరిష్కరించాకే ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశాం. గతంలో జాబ్ క్యాలెండర్ అని చెప్పి ఎగ్గొట్టారు. మేం వచ్చాకే జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం. అత్యంత పటిష్టంగా టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టాం.

కంప్యూటర్ సిస్టమ్ ద్వారా ఎంపిక ప్రక్రియ జరిగింది. 40 వేల ప్రశ్నలు, 25 రకాల ప్రశ్నాపత్రాలతో ఎక్కడా అక్రమాలు జరగకుండా భర్తీ ప్రక్రియ నిర్వహించాం. ఫ్రస్టేషన్ లో ఉన్న వైసీపీ దీనిని కూడా వివాదం చేసి రాజకీయ లబ్ది పొందాలని ఆలోచన చేసింది. సమాజంలో అశాంతిని రేపాలని ప్రయత్నాలు జరిగాయి. జాగ్రత్తగా ఉండబట్టే గట్టిగా సమాధానం ఇవ్వగలిగాం. పరామర్శలకు వెళ్తూ సొంత కార్యకర్త సింగయ్యను కారు కింద తొక్కి చంపి పొదల్లోకి విసిరేసి పోయారు. కడపకు చెందిన ఓ పాస్టర్ ను పంపి హత్యా యత్నం అంటూ డ్రామాలు ఆడారు. దానిని మా పార్టీ పై నెట్టేందుకు ప్రయత్నించారు.

సాక్షాత్తూ కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని అప్రతిష్ట పాల్జేసేందుకు ప్రయత్నం చేసిన వారిని ఏమనాలి. వారిది వేరే మతం కావొచ్చు. దానికి మేం తప్పు పట్టటం లేదు. కానీ కుట్రలతో హిందూ దేవాలయాలపై దాడులు, అపవిత్రం చేసే కుట్రలు సరికాదని హెచ్చరిస్తున్నాను. కడపలో పెద్ద దస్తగిరిని వైసీపీ వారే ఆస్తుల వివాదంలో హత్యచేసి టీడీపీ వారిపై నెట్టేందుకు ప్రయత్నం చేశారు.

నంద్యాలలో రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసింది వైసీపీ కార్యకర్తే. వైసీపీ వాళ్లే ధ్వంసం చేశారు కాబట్టే సాక్షి పత్రికలో ఆ వార్తే రాయలేదు. కాకినాడలోనే వైసీపీ ఎమ్మెల్సీ దళితుడైన డ్రైవర్ ను చంపి డోర్ డెలివరీ చేశారు. కానీ వైసీపీ ఆ ఎమ్మెల్సీకి సన్మానాలు చేసింది. రాజకీయ పార్టీగా ఈ తప్పిదాలు సరిచేసుకోకుండా ఎదురుదాడి చేస్తున్నారు. కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతున్నవారి ఆటలు సాగనీయం. "అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు

### రెండేళ్ల క్రితం విధ్వంసం నుంచి ప్రజలకు విముక్తి

"విధ్వంసం నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి కలిగిన రోజుగా జూన్ 4 తేదీ చరిత్రలో నిలిచిపోతుంది. గత పాలన అంతా విధ్వంసకర పాలన, బహిరంగంగా నవ్వాలని అనుకున్నా ప్రజలంతా భయపడే పరిస్థితి. ప్రజలు వెళ్లి పోకుండా కందకాలు తవ్వి, ఫెన్సింగ్ లు వేసి మరీ సమావేశాలు నిర్వహించారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజు నుంచి పేదల కోసం పనిచేస్తున్నాం. దానికి నిదర్శనం పింఛన్ల పెంపు. రూ.10 లక్షల కోట్ల అప్పులు, బకాయిలు ఉన్నా...పెన్షన్లు ఒకేసారి రూ.1,000 పెంచి రూ.4 వేలు చేశాం. దివ్యాంగులకు రూ.6,000 చేశాం.

హెల్త్ పెన్షన్లు రూ.10 వేలకు, రూ.15 వేలకు పెంచాం. 2024 జూలై నుంచి ఇప్పటివరకు మొత్తం రూ.65,887 కోట్లు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల రూపంలో అందించాం. ఏడాదికి దాదాపు రూ.32 వేల కోట్లు ఈ ఒక్క పథకానికే ఖర్చు పెడుతున్నాం. దేశంలోని మరే రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో, ఇంత ఎక్కువ మందికి పింఛన్లు ఇవ్వడం లేదు. బటన్ నొక్కితే పైశాచిక ఆనందం ఉంటుంది తప్ప ప్రజలను కలిసి వారి కష్ట సుఖాలు తెలుసుకునే పరిస్థితి ఉండదు.

అందుకే ప్రతీ నెలా 1 తేదీన ప్రజలను నేరుగా కలుసుకుని పెన్షన్లు అందిస్తున్నాం. రాష్ట్రంలో 62.34 లక్షల మందికి, రూ.2,729 కోట్లు పెన్షన్ల రూపంలో పంపిణీ చేస్తున్నాం. ఈనెల కొత్తగా మరో 5,606 మందికి రూ.2.24 కోట్లు స్పౌజ్ పెన్షన్ల కోసం మంజూరు చేశాం రాష్ట్రంలో చాలా మంది పేద కుటుంబాలకు 2-4 సంక్షేమ పథకాలు అందుతున్నాయి. తల్లికి వందనం, స్త్రీశక్తి, అన్నదాత సుఖీభవ, ఆటోడ్రైవర్ సేవలో, మత్స్యకారుల సేవలో ఇలా వేర్వేరు పథకాలు వస్తున్నాయి.

తుని పక్కనే అనకాపల్లి వద్ద ఆర్సెలార్ మిట్టల్ ఓ స్టీల్ సిటీని ఏర్పాటు చేస్తోంది. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. యువత ఈ అవకాశాలను వినియోగించుకోవాలని కోరుతున్నాం. పీఎం సేతు కింద యువతకు స్కిల్ డెవలప్మెంట్ చేస్తున్నాం. ఏడాదికి 25 వేల మంది యువతకు శిక్షణను పీఎం సేతు కింద ఇస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్ కేంద్ర సహకారంతో తిరిగి పునరుద్ధరించాం. అలాగే విశాఖ రైల్వే జోన్ కల కూడా సాకారమైంది." అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

### ఆదర్శవంతమైన రాష్ట్రంగా ఏపీ

"పేదలకు విద్య, వైద్యంలో అత్యంత నాణ్యమైన సేవలు అందించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. విద్య కోసం పాంశాలల్లో సంస్కరణలు తీసుకువచ్చాం. పాఠ్యాంశాలు మారుతున్నాయి. నాణ్యమైన విద్యను అందిస్తాం. ఖరీదైన వైద్యం కోసం అప్పులు చేయకుండా యూనివర్సల్ హెల్త్ పాలసీ కూడా తీసుకువస్తున్నాం. సంజీవని పేరిట వ్యక్తిగత ఆరోగ్యం కోసం డిజిటల్ హెల్త్ రికార్డులను రూపొందించి పర్యవేక్షిస్తాం.

మెరుగైన జీవితాన్ని ప్రజలకు అందించేలా ప్రివెంటివ్, ప్రిడిక్టివ్, క్యూరేటివ్ విధానంలో సంజీవని అమలు చేస్తాం. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేలా ప్రజా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ ఏడాది కూడా జూన్‌లో యోగాంధ్ర కార్యక్రమాన్ని కూడా అమరావతిలో నిర్వహిస్తున్నాం.14 రోజుల పాటు నిర్వహించే యోగాలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిస్తున్నాను.

వ్యాయామం, యోగా, మెడిటేషన్ లాంటివి చేస్తే మన ఆరోగ్యాన్ని మనమే పరిరక్షించుకోవాలి. ఆంధ్రప్రదేశ్ ను ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేలా 2047 స్వర్ణాంధ్ర విజన్ రూపొందించాం. ప్రజలకు అందించే ప్రతీ పౌర సేవా సక్రమంగా, నాణ్యంగా అందించాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది. శ్రీకాకుళం నుంచి ఉమ్మడి తూర్పుగోదావరి వరకూ విశాఖ రీజియన్ గా పశ్చిమగోదావరి నుంచి ప్రకాశం వరకూ అమరావతి రీజియన్ గా తిరుపతి కేంద్రంగా రాయలసీమ రీజియన్ ను అభివృద్ధి చేస్తున్నాం.

పశ్చిమాసియా యుద్ధ ప్రభావం మనపై పడింది. ఈసారి ఎల్ నినో కారణంగా వర్షపాతం తగ్గే అవకాశం ఉంది. దీనికి మనం అంతా సన్నద్ధం కావాలి. సమర్ద నీటి నిర్వహణతో ముందుగానే కాలువలకు నీళ్లు ఇవ్వగలిగాం. 2027 గోదావరి పుష్కరాలను కూడా ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ ఏడాది జూలై లోగా పోలవరం ఎడమ కాలువ పూర్తి చేసి విశాఖ వరకూ నీరు తీసుకెళ్తాం.

మత్స్యకార మహిళలకు సీవీడ్ ద్వారా అదనపు ఆదాయం వచ్చేలా ప్రణాళికలు చేస్తున్నాం. మన మత్స్యకారులకు రూ.240 కోట్లతో 200 మెకనైజ్డ్ బోట్లు సబ్సిడీపై అందిస్తాం. అమినాబాద్ ఫిషింగ్ హార్బర్ కోసం రూ.80 కోట్లు మంజూరు చేసి పనులు పూర్తి చేస్తాం. అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు

ప్రజా వేదిక సమీపంలో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం సందర్శించారు. తూర్పుగోదావరి జిల్లాలో వ్యవసాయ ఉద్యాన పంటల సాగు మైక్రో న్యూట్రియంట్స్ తో పాటు ప్రకృతి సేద్యం దిశగా కృషి చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఇంఛార్జి మంత్రి పి.నారాయణ, ఎమ్మెల్యే యనమల దివ్య, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

# సుప్రీంకోర్టుకు కొత్త ఊపు..!

- ఐదుగురు కొత్త న్యాయమూర్తుల నియామకం
- నలుగురు చీఫ్ జస్టిస్‌లు, ఓ సీనియర్ న్యాయవాదికి అత్యున్నత న్యాయస్థానంలో చోటు
- పెండింగ్ కేసుల పరిష్కారానికి కేంద్రం కీలక అడుగు
- కొలీజియం సిఫార్సులకు రాష్ట్రపతి ఆమోదం



**న్యూఢిల్లీ, జూన్ 01 (ప్రజా ప్రతిభ):** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త న్యాయమూర్తులను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సులను ఆమోదించిన కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అనుమతితో నియామకాలను ఖరారు చేసింది. ఈ విషయాన్ని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సోమవారం 'ఎక్స్' వేదికగా ప్రకటించారు.

కొత్తగా నియమితులైన వారిలో పంజాబ్-హరియాణా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి షీల్ నాగు, బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ సచ్‌దేవా, జమ్మూకశ్మీర్-లడఖ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అరుణ్ పల్లి ఉన్నారు. వీరితో పాటు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వి. మోహనకు కూడా నేరుగా సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి లభించింది.

భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపుల అనంతరం రాజ్యాంగంలోని ఆర్టికల్ 124(2) ప్రకారం ఈ నియామకాలు జరిగినట్లు మంత్రి వెల్లడించారు. మే 22, 27 తేదీల్లో జరిగిన సమావేశాల్లో సుప్రీంకోర్టు కొలీజియం ఈ ఐదుగురి పేర్లను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కేసుల భారం తగ్గించేందుకు ఇటీవలే సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను 33 నుంచి 37కు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజా నియామకాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

వివిధ హైకోర్టుల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన ఈ న్యాయమూర్తుల రాకతో సుప్రీంకోర్టు పనితీరు మరింత వేగవంతం కానుందని, పెండింగ్ కేసుల పరిష్కారంలో గణనీయ పురోగతి సాధ్యమవుతుందని న్యాయవర్గాలు అభిప్రాయ పడుతున్నాయి.

"సుప్రీంకోర్టుకు కొత్త బలం... న్యాయ వ్యవస్థకు మరింత వేగం!"

## మెగా డీఎస్సీ స్పోర్ట్స్ కోటాపై ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి..

ఖండించారు. సోమవారం రాజధాని అమరావతిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అజయ్ జైన్ మాట్లాడుతూ.. 2024 డిసెంబర్‌లోనే ఏపీ ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీ ప్రకటించిందన్నారు. ఈ ఉద్యోగ నియమకాల్లో రిజర్వేషన్లను 2 నుంచి 3 శాతానికి పెంచిందని వివరించారు. 65 క్రీడలకు ఈ స్పోర్ట్స్ కోటా వర్తిస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ 2025లో 16,347 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసిందని పేర్కొన్నారు. అందులో 3 శాతం రిజర్వేషన్‌లో భాగంగా 431 పోస్టులు కేటాయించామని వివరించారు. 3,600 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారని అజయ్ జైన్ చెప్పారు. 5,326 అప్లికేషన్స్ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారని తెలిపారు. 382 మంది మెరిట్ లిస్ట్‌లో రాష్ట్ర స్థాయి కమిటీ ఎంపిక చేసిందన్నారు. ఇంకా 39 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. 2011 నుంచి స్పోర్ట్స్ సర్టిఫికేట్స్‌ను జారీ చేసేది.. ఫెడరేషన్లు, అసోషియేషన్లు, యునివర్సిటీలేనని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గుర్తు చేశారు. స్పోర్ట్స్ కోటా సర్టిఫికేట్లు.. క్రీడలు శాఖ కానీ.. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధప్రదేశ్ (శాప్) కానీ జారీ చేయదని స్పష్టం చేశారు. స్పోర్ట్స్ కోటాలో అభ్యర్థులు దరఖాస్తు చేసిన అన్ని సర్టిఫికేట్లను క్షుణ్ణంగా పరిశీలించామని అజయ్ జైన్ చెప్పారు. దీనిపై ఏపీ హైకోర్టులో 69 కేసులు దాఖలు కాగా.. వాటిలో 3 కేసులను కోర్టు కొట్టివేసిందన్నారు. ఇంకా 66 కేసులు పెండింగ్‌లోనే ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే మొత్తం 192 ఫిర్యాదులు అందాయని.. అన్ని డిస్పోజ్ చేశామని వివరించారు. స్పోర్ట్స్ కోటాలో అభ్యర్థుల ఎంపిక అంతా సక్రమంగానే జరిగిందని ఆయన స్పష్టం చేశారు. ప్రజల్లో అనవసర అపోహలు సృష్టించవద్దంటూ దీనిపై ప్రచారం చేసే వారికి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ సూచించారు.

# జూన్ 7 నుంచి 21 వరకు యోగా కార్యక్రమాలు

మొదటిపేజీ తరువాయి..

నిర్ణయించినట్లు చెప్పారు. ఈ ఏడాది రెండున్నర లక్షల మందిని భాగస్వామ్యం చేయాలని సీఎం చంద్రబాబు కోరినట్లు తెలిపారు. వెస్టర్న్ బైసాప్‌లో 25 వేల మందితో యోగా చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. 2020-25 వరకు మెంటల్ హెల్త్ విషయంలో సగటున 8 వేల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని సత్యకుమార్ తెలిపారు. డయాబెటిక్స్, హైపర్ టెన్షన్‌ల కేసులు విపరీతంగా పెరగుతున్నాయన్నారు. అందుకే ఆధునిక జీవన విధానంలో ధ్యానం చాలా అవసరమన్నారు. జూన్ 1 నుంచి 30 వరకు యోగాకు సంబంధించి యూట్యూబ్ వీడియోలను 3 నిముషాల నుంచి గంట వరకు మంతెన సత్యనారాయణ రాజు తయారు చేసినట్లు తెలిపారు. యోగాను విద్యా కరిక్యులమ్‌లో కూడా చేర్చడం జరిగిందని... వేసవి కాలం తరువాత విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తామన్నారు. జూన్ 1 నుంచి జూన్ 20 వరకు యోగాలో వివిధ పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. ఆరోగ్యాంధప్రదేశ్ కోసం మీడియా కూడా సహకరించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. జూన్ నెలను ఫిజికల్, మెంటల్ హెల్త్‌కు అంకితం చేసుకోవాలని యోగా, నేచరోపతి సలహాదారు మంతెన సత్యనారాయణ రాజు పిలుపునిచ్చారు. 90 వీడియోలను ఒక్కొక్కటి 5 నిముషాల నిడివితో రెడీ చేసినట్లు తెలిపారు. 21 వ్యాధులకు సంబంధించి థెరపిటిక్ యోగా వీడియోలు 15 నిముషాలు ఉండేలా తయారు చేశామన్నారు. యోగా పట్ల ఉన్న అనుమానాలు, అపోహాలు పోగొట్టేలా 50 వీడియోలు చేసినట్లు చెప్పారు. వీటిని డౌన్ లోడ్ చేసుకోవడానికి వాట్సాప్ నెంబర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. 8142404888 అనే వాట్సాప్ నెంబర్‌కు హాయ్ అని మెసేజ్ పెడితే గూగుల్ లింక్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చని మంతెన సత్యనారాయణ రాజు పేర్కొన్నారు.

# నదుల కాలుష్యానికి 'టాస్క్ ఫోర్స్'తో శాశ్వత చెక్..

మొదటిపేజీ తరువాయి..

భద్రత కోసం ఆలోచించే దూరదృష్టి ఉన్న ఏకైక నాయకుడు మన డిప్యూటీ సీఎం అని ఆయన వివరించారు.

పదవి అంటే అధికారం కాదు.. ప్రజల పట్ల జవాబుదారీతనం అని విజన్ ఉన్న నాయకుడు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో తన మార్క్ యాక్షన్‌తో జననేత పవన్ కళ్యాణ్ నిరూపించారని మంత్రి కందుల దుర్గేష్ ఆయన రెండు రోజుల రాజమహేంద్రవరం పర్యటన విశేషాలు తద్వారా వచ్చిన మార్పులను స్పష్టంగా సోమవారం ఒక పత్రికా ప్రకటనలో వివరించారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రెండు రోజుల రాజమహేంద్రవరం పర్యటన రాష్ట్రంలో సరికొత్త పర్యావరణ విప్లవానికి నాంది పలికిందని, మాటల కంటే పనుల వేగం ఎలా ఉంటుందో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన కార్యాచరణతో నిరూపించారని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. పర్యటన ముగిసిన కేవలం 24 గంటల వ్యవధిలోనే రాష్ట్రంలోని ప్రధాన నదుల కాలుష్య నివారణే లక్ష్యంగా అత్యున్నత స్థాయి 'ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ టాస్క్ ఫోర్స్' ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిబద్ధతకు, శరవేగపు పనితీరుకు నిదర్శనమని మంత్రి హర్షం వ్యక్తం చేశారు.ఆయన స్పీడ్ చూసి అధికార, రాజకీయ యంత్రాంగమే అబ్బురపడిందన్నారు.

### సమాజాన్ని కదిలించిన డిప్యూటీ సీఎం ప్రశ్న

రాబోయే 2027 గోదావరి పుష్కరాలకు దాదాపు 10 కోట్ల మందికి పైగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని, ఈ క్రమంలో "భక్తులు నదిలో రసాయనాల స్నానం చేయాలా? పవిత్ర స్నానం చేయాలా?" అని డిప్యూటీ సీఎం లేవనెత్తిన ప్రశ్న యావత్ సమాజంతో పాటు అధికార యంత్రాంగాన్ని తీవ్రంగా ఆలోచింపజేసిందని మంత్రి దుర్గేష్ అన్నారు. "స్వయంగా పడవపై వెళ్లి గోదావరి కన్నీటిని చూశారని.. నల్ల ఛానల్ కాలుష్యాన్ని కడిగేసేలా, ఆంధ్ర పేపర్ మిల్స్ పరిశ్రమల నుండి వచ్చే పరిశ్రమల రసాయన వ్యర్థాలు, నగర మురుగునీరును ప్రజానీకానికి చూపించారన్నారు. ఓ వైపు పవిత్ర గోదావరి నదిలో రసాయనాలు కలవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూనే.. 24 గంటల్లోనే ఆ ప్రాంతాలను శుభ్రం చేయించడం ఒక అద్భుతమని మంత్రి పేర్కొన్నారు.

పుష్కరాలకు వచ్చే ప్రతి భక్తుడికి పవిత్రమైన, స్వచ్ఛమైన గోదావరి జలాల్లో స్నానం చేస్తున్నామనే ఆధ్యాత్మిక అనుభూతి కలగాలే తప్ప, మురుగు నీటిలో స్నానం చేస్తున్నామనే భావన రాకూడదన్నదే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంకల్పమని వివరించారు.ఆయన వేసిన ప్రతి అడుగు.. కాలుష్య రహిత గోదావరికి ఒక మైలురాయిగా పేర్కొన్నారు. త్వరలోనే గోదావరి నదిపై సమగ్ర 'పొల్యూషన్ ఆడిట్' చేయడంతో పాటు పర్యావరణ ప్రమాణాలు ఉల్లంఘిస్తే ఎంతటి పరిశ్రమనైనా ఉపేక్షించమని మంత్రి దుర్గేష్ అన్నారు.

### 'స్వచ్ఛ గోదావరి -- పవిత్ర పుష్కరాలు' మాస్టర్ ప్లాన్:

కాలుష్య రహిత గోదావరి పుష్కరాల నిర్వహణ కోసం 'స్వచ్ఛ గోదావరి - పవిత్ర పుష్కరాలు' పేరిట ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒక పక్కా కార్యాచరణ ప్రణాళికను ప్రకటించారని మంత్రి దుర్గేష్ వెల్లడించారు.ఈ నేపథ్యంలో గోదావరి పరివాహక ప్రాంతంలోని ఆరు జిల్లాల పరిధిలో 262 పంచాయతీలను గుర్తించి, వాటిని మురుగురహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు ప్రారంభమయ్యాయన్నారు. గ్రామాలు, పట్టణాల్లో మురుగు నిర్వహణతో పాటు పారిశ్రామిక కాలుష్య పర్యవేక్షణకు RTGS (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) తరహా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి నిరంతర ప్రత్యక్ష పర్యవేక్షణ చేపట్టనున్నారని, ఈ బాధ్యతను నూతన టాస్క్ ఫోర్స్‌కు అప్పగించనున్నట్లు మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, ఈ పనుల కోసం కాలుష్య నియంత్రణ మండలి (గ్రాజదీ) కేటాయించిన రూ. 100 కోట్ల నిధులతో పాటు, అవసరమైతే వీబీజీ రాంజీ, స్వచ్ఛాంధ్ర నిధులను కూడా దశలవారీగా వినియోగిస్తారని పేర్కొన్నారు. " భయాందోళన కలిగిస్తున్న కాలుష్య గణాంకాలు - తక్షణ నివారణ చర్యలు:

కాలుష్య నియంత్రణ మండలి అధికారుల పరిశీలనలో తేలిన అంశాలపై మంత్రి దుర్గేష్ ఆందోళన వ్యక్తం చేశారు.. ఆరు జిల్లాల పరిధిలోని మున్సిపాలిటీల నుంచి రోజుకు సుమారు 104 మిలియన్ లీటర్ల మురుగునీరు, గ్రామీణ ప్రాంతాల నుంచి 8.38 మిలియన్ లీటర్ల మురుగునీరు గోదావరిలో కలుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క ఆంధ్ర పేపర్ మిల్స్ నుంచే రోజుకు 32 మిలియన్ లీటర్ల వ్యర్థాలు, కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి నిత్యం 13.24 మిలియన్ లీటర్ల ఆక్వా కాలుష్యం నదిలోకి చేరుతోందని దీనికి చెక్ పెట్టాల్సిన అవసరాన్ని వివరించారు.. ప్రధాన పట్టణాలైన రాజమహేంద్రవరం (రోజుకు 75 మిలియన్ లీటర్ల మురుగు ఉత్పత్తి కాగా 50 మిలియన్ లీటర్లు నేరుగా నదిలోకి), తణుకు (11.1 మిలియన్ లీటర్లు), భీమవరం (14 మిలియన్ లీటర్లు), నరసాపురం (8.5 మిలియన్ లీటర్లు), కొవ్వూరు (6 మిలియన్ లీటర్లు) వ్యర్థ జలాలను యనమదుర్రు, గోస్తనీ డ్రెయిన్ల ద్వారా నదిలోకి వదులుతున్నారని ఈ నేపథ్యంలోనే పట్టణ ప్రాంతాల మురుగునీటిని వంద శాతం శుద్ధి చేసిన (STP\ ద్వారా) తర్వాతే నదిలోకి వదలాలని స్పష్టమైన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారన్నారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆలోచనల ప్రకారం కేవలం తాత్కాలికంగా కాకుండా, శాశ్వత పర్యావరణ రక్షణ కోసం క్రింది చర్యలు తీసుకోనున్నారని మంత్రి దుర్గేష్ వివరించారు. కొత్తగా ఏర్పాటైన అత్యున్నత స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ప్రతి 15 రోజులకు ఒకసారి తప్పనిసరిగా సమావేశమై క్షేత్రస్థాయి పరిశీలన చేస్తుందని స్పష్టం చేశారు.

అంతేగాక వీబీజీ రాంజీ పథకం కింద మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం, బ్లాక్ వాటర్ నిర్వహణ కోసం సామాజిక ఇంకుడు గుంతలు, 'ఇండివిడ్యువల్ హౌస్ హోల్డ్ ట్విన్ పిట్స్' నిర్మించనున్నట్లు తెలిపారు. పంచాయతీ సిబ్బందితో నిరంతర పర్యవేక్షణా బృందాలు పని చేస్తాయని తద్వారా శాశ్వత పరిష్కారానికి అడుగులు పడ్డాయన్నారు.

డిప్యూటీ సీఎం ఆదేశాలతో గోదావరి పరివాహక మున్సిపాలిటీలన్నింటిలో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగంపై దశలవారీ నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు చేయనున్నామన్నారు. అధికార యంత్రాంగం పర్యావరణహిత ప్రత్యామ్నాయాలపై దృష్టి సారిస్తుందన్నారు. అంతేగాక వాయు, ద్రవరూప కాలుష్య నివారణకు పారిశ్రామిక వర్గాలు ఆధునిక సాంకేతికతతో కూడిన శుద్ధి వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని, పరిశ్రమల పరిసరాల్లో పచ్చదనాన్ని పెంపొందించాలని డిప్యూటీ సీఎం చేసిన దిశానిర్దేశం ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసిందన్నారు.

నాయకుడు అన్న మాటలో ఆగ్రహం కంటే గోదావరి మాతపై భక్తి, ప్రజలపై ఉన్న బాధ్యతే కనిపించిందని.. ఆయన మందలింపు కూడా వ్యవస్థను పరుగులు పెట్టించేందుకేనని, ఆ చొరవ వల్లే దశాబ్దాలుగా నలుగుతున్న సమస్యకు 24 గంటల్లోనే చారిత్రాత్మక పరిష్కారం లభించిందని మంత్రి దుర్గేష్ కొనియాడారు

## వైఎస్సార్ విగ్రహ ధ్వంసం

# ప్రజాస్వామ్యంపై దాడి..

### దోషులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలి..

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్, జూన్ 01, (ప్రజా ప్రతిభ):**

నంద్యాల పట్టణంలోని శ్రీనివాస్ సెంటర్‌లో ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేయడం అత్యంత హేయమైన చర్య అని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన ఆయన, ఇది ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఈ ఘటనపై మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీతకు వినతిపత్రం అందజేసి, వెంటనే దోషులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహబూబ్ వలి మాట్లాడుతూ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత అని పేర్కొన్నారు. ఆయన కేవలం ఒక రాజకీయ పార్టీకి చెందిన నాయకుడు మాత్రమే కాదని, కులమతాలకు అతీతంగా కోట్లాది మంది పేద ప్రజల ఆశాకిరణంగా నిలిచారని తెలిపారు. రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి, విద్యార్థుల భవిష్యత్తు, మైనారిటీల అభివృద్ధి కోసం ఆయన చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని గుర్తు చేశారు. ఉచిత విద్యుత్ పథకం ద్వారా రైతాంగానికి ఊరటనిచ్చారని, అత్యవసర ఆరోగ్య సేవల ద్వారా అనేక కుటుంబాలకు ప్రాణాధారంగా నిలిచారని, విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించి ఉన్నత విద్యకు మార్గం సుగమం చేశారని తెలిపారు. మైనారిటీలకు ప్రత్యేక అవకాశాలు కల్పించి సామాజిక న్యాయానికి అండగా నిలిచారని పేర్కొన్నారు. అలాంటి మహానేత విగ్రహాన్ని ధ్వంసం చేయడం అంటే ప్రజల భావోద్వేగాలను అవమానించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన కేవలం ఒక విగ్రహ ధ్వంసం కాదని, కోట్లాది మంది ప్రజల మనోభావాలపై జరిగిన దాడి అని అన్నారు. సమాజంలో విద్వేషాన్ని రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్న అసాంఘిక శక్తులను ప్రభుత్వం కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించడంలో ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించకపోతే ఇలాంటి ఘటనలు మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి నాయకుడి చరిత్రను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మహబూబ్ వలి స్పష్టం చేశారు. రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ మహానేతల పట్ల గౌరవం చూపడం ప్రజాస్వామ్య సంస్కృతి అని అన్నారు. కక్ష సాధింపు చర్యలు, విద్వేష రాజకీయాలు సమాజానికి మేలు చేయవని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రభుత్వం ముందు రెండు ప్రధాన డిమాండ్లు ఉంచినట్లు తెలిపారు. ఈ దుర్మార్గానికి పాల్పడిన వారిని, వారి వెనుక ఉన్న సూత్రధారులను వెంటనే గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరారు. ధ్వంసమైన వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని అదే స్థలంలో ప్రభుత్వ ఖర్చులతో అత్యంత గౌరవప్రదంగా తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని వెంటనే స్పందించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రజల మనోభావాలను దెబ్బతీసే ఘటనలపై రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, తర్లుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ హుస్సేన్, నాయకులు షేక్ అబ్దుల్, షేక్ అల్తాఫ్, షేక్ యాసిన్, సామెల్ తదితరులు పాల్గొన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహ ధ్వంసాన్ని వారు తీవ్రంగా ఖండిస్తూ, దోషులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతియుత వాతావరణాన్ని భంగపరిచే చర్యలను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరని స్పష్టం చేశారు.






## భరోసా పింఛన్‌తో

# బడుగు బతుకుల్లో వెలుగు..

### అర్హుల ఇంటి ముంగిటకే సంక్షేమ ఫలాలు చేరుస్తున్న ప్రభుత్వం..

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్, జూన్ 01, (ప్రజా ప్రతిభ):**

ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని పలువురు పేర్కొన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఆర్థిక భరోసాను అందిస్తూ వారి జీవనోపాధికి అండగా నిలుస్తున్న ఈ పథకం, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో విశేష ఆదరణ పొందుతోంది. అర్హులైన ప్రతి లబ్ధిదారుడి ఇంటి ముంగిటకే సంక్షేమ ఫలాలు చేరేలా ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయి. తర్లుపాడు రోడ్డులోని బిలాల్ మసీదు వద్ద నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ సునీత పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన ఆమె, ప్రభుత్వం సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాల ఫలాలు సమయానికి అందేలా పరిపాలన యంత్రాంగం కట్టుదిట్టంగా పనిచేస్తోందని తెలిపారు. వృద్ధాప్యంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వృద్ధులకు, కుటుంబ ఆధారం కోల్పోయిన వితంతువులకు, జీవన పోరాటంలో ప్రత్యేక సవాళ్లు ఎదుర్కొంటున్న దివ్యాంగులకు ఈ పింఛన్ పథకం ఎంతో తోడ్పాటునిస్తోందని ఆమె అన్నారు. ప్రభుత్వ సంక్షేమం కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా నేరుగా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో అమలవుతోందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నారాయణ, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, నాయకులు సత్యనారాయణతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తూ వారు ప్రభుత్వ సంక్షేమ చర్యలను అభినందించారు. ప్రతి అర్హుడికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా పూల సుబ్బయ్య కాలనీలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి పాల్గొని లబ్ధిదారులకు భరోసా పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హుల గడపకు చేరడం సంతోషకరమని అన్నారు. సామాన్య ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రతి నెలా నిరంతరాయంగా పింఛన్లు అందడం వల్ల కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతోందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఇది గొప్ప ఆర్థిక అండగా నిలుస్తోందన్నారు. నిత్యావసరాల కొనుగోలు, మందుల ఖర్చులు, ఇతర అవసరాల కోసం ఈ సాయం ఎంతో ఉపయోగపడుతోందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు అర్హుల జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకువస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు. ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా లబ్ధిదారులకు ప్రయోజనాలు అందించడం ద్వారా పారదర్శక పాలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో కూడా సంక్షేమ పథకాల అమలులో మరింత మెరుగైన సేవలు అందించేలా చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు. భరోసా పింఛన్ పథకం బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక భద్రతను కల్పిస్తూ వారి జీవితాల్లో ఆశాకిరణంగా నిలుస్తోందని లబ్ధిదారులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ సంక్షేమ యజ్ఞం మరింత మంది అర్హులకు చేరాలని ఆకాంక్షించారు.



## వైఎస్ విగ్రహాల ధ్వంసం

# వెనుక కక్షపూరిత రాజకీయాలు..

### ప్రజల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకోవాలి..

### వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మంచా నాగ మల్లేశ్వరి..

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్, జూన్ 01, (ప్రజా ప్రతిభ):**

రాష్ట్రంలో వరుసగా చోటుచేసుకుంటున్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల ధ్వంస ఘటనలు రాజకీయ కక్షసాధింపు చర్యలకు నిదర్శనమని వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మంచా నాగ మల్లేశ్వరి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నంద్యాలలో చోటుచేసుకున్న విగ్రహ ధ్వంస ఘటనపై స్పందిస్తూ ఆమె తీవ్రంగా మండిపడ్డారు. ఇది కేవలం ఒక విగ్రహాన్ని ధ్వంసం చేయడం మాత్రమే కాదని, కోట్లాది మంది ప్రజల విశ్వాసాన్ని, అభిమానం ను, ఆత్మగౌరవాన్ని దెబ్బతీయాలనే దురుద్దేశంతో జరిగిన కుట్రపూరిత చర్య అని ఆరోపించారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడిపై ద్వేషాన్ని ప్రదర్శించేందుకు కొందరు పన్నిన పన్నాగమే ఈ ఘటన అని పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని ఆమె విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలను ఆకర్షించేందుకు ఇచ్చిన హామీలు నేటికి కార్యరూపం దాల్చలేదని, ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పుడు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో పూర్తిగా చేతులెత్తేసిందని ఆరోపించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, ఉపాధి, వ్యవసాయం, విద్య, వైద్యం వంటి కీలక రంగాల్లో ఎటువంటి స్పష్టమైన పురోగతి కనిపించడం లేదన్నారు. ప్రజలకు ప్రకటించిన సంక్షేమ పథకాల అమలులో తీవ్ర నిర్లక్ష్యం నెలకొందని ఆమె విమర్శించారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం చెందుతున్న ప్రభుత్వం, వాటి నుంచి దృష్టి మళ్లించేందుకే ఇలాంటి ఉద్రిక్త ఘటనలకు పరోక్షంగా ప్రోత్సాహం ఇస్తోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ఉద్యోగాల విషయంలో యువతను ప్రభుత్వం తీవ్రంగా నిరాశపరిచిందని మంచా నాగ మల్లేశ్వరి ఆరోపించారు. ఉద్యోగాల భర్తీపై స్పష్టమైన కార్యాచరణ లేకపోవడం వల్ల లక్షలాది మంది నిరుద్యోగ యువత భవిష్యత్తుపై ఆందోళన చెందుతోందన్నారు. నియామకాల పేరుతో ప్రకటనలు చేస్తూ ప్రచారం చేసుకోవడం తప్ప నేలమీద అమలు కనిపించడం లేదన్నారు. యువత ఆశలను ప్రభుత్వం దారుణంగా వమ్ము చేసిందని, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజా భద్రత విషయంలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోందని, ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని అన్నారు. నేరాలు, దాడులు, విద్వేషపూరిత చర్యలు పెరుగుతున్నా ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతోందన్నారు. ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తిని దాచిపెట్టేందుకు ఇలాంటి ఘటనలను వినియోగించుకుంటున్నారనే అనుమానాలు బలపడుతున్నాయని పేర్కొన్నారు. నంద్యాలలో జరిగిన ఘటనను వ్యక్తిగత చర్యగా చూపించే ప్రయత్నం జరుగుతోందని ఆమె ఆరోపించారు. అసలు కుట్రదారులను కాపాడేందుకు ముందే కథనాలు సిద్ధం చేసి ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. నిందితుడిని మానసిక అస్థిరుడిగా చూపిస్తూ ఘటన తీవ్రతను తగ్గించే ప్రయత్నం జరుగుతోందన్నారు. సంఘటన జరిగిన వెంటనే కొన్ని వర్గాల నుంచి వ్యక్తిగత వివరాలు బయటకు రావడం, ముందస్తు ప్రణాళికతో వ్యవహరించినట్లు అనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం నిజంగా పారదర్శకంగా వ్యవహరించాలని భావిస్తే ఘటనపై సమగ్ర విచారణ జరిపి అసలు సూత్రధారులను గుర్తించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలతో కాలక్షేపం చేయకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అసలు నిందితులను కాపాడేందుకు అబద్ధపు కథనాలు అల్లడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైఎస్ విగ్రహాల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె కోరారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నంద్యాలలో ధ్వంసమైన విగ్రహాన్ని అదే ప్రదేశంలో ప్రభుత్వ వ్యయంతో అత్యంత గౌరవప్రదంగా పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. విగ్రహ పునర్నిర్మాణం కేవలం నిర్మాణాత్మక చర్య కాకుండా ప్రజల మనోభావాలకు గౌరవం తెలిపే చర్య కావాలని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం, పేదల అభ్యున్నతి కోసం, విద్యార్థుల భవిష్యత్తు కోసం, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేత అని ఆమె పేర్కొన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని గుర్తుచేశారు. ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడిని విగ్రహాల ధ్వంసంతో చెరిపివేయడం అసాధ్యమని స్పష్టం చేశారు. వైఎస్ వారసత్వం ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతుందని ఆమె పేర్కొన్నారు. కోట్లాది మంది ప్రజల ప్రేమాభిమానాలు ఆయనపై ఎప్పటికీ అలాగే కొనసాగుతాయని అన్నారు. ఆయన ప్రజా సేవా దృక్పథం, సంక్షేమ ఆలోచనలు భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని చెప్పారు. ప్రభుత్వం ఇరవై నాలుగు గంటల్లోగా నంద్యాలలో ధ్వంసమైన విగ్రహాన్ని పునరుద్ధరించాలని ఆమె డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అధికార అహంకారం శాశ్వతం కాదని, ప్రజల తీర్పు ఎప్పుడూ చరిత్రను నిర్ణయిస్తుందని వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో విద్వేషం, కక్షసాధింపు, ప్రతీకార ధోరణులకు ముగింపు పలికి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని మంచా నాగ మల్లేశ్వరి సూచించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని, దానిని విస్మరిస్తే ప్రజలే తగిన సమాధానం చెబుతారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతి, సామరస్యం, పరస్పర గౌరవం నెలకొల్పేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు.



## కలనూతలలో రూ.4 లక్షల వ్యయంతో నిర్మించిన గోకులం షెడ్ల ప్రారంభం





**యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్/ డి ప్రసాద్ రెడ్డి, మే 01,(ప్రజా ప్రతిభ).**

వికసిత్ భారత్ ఉపాధి జీవనోపాధి హామీ మిషన్‌లో భాగంగా పెద్దారవీడు మండలం కలనూతల గ్రామంలో రూ.4 లక్షల నిధులతో నిర్మించి పూర్తి చేసిన రెండు గోకులం షెడ్లను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పశు సంవర్ధక రంగాన్ని ప్రోత్సహించడం, రైతులు మరియు పాడి రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గోకులం షెడ్ల నిర్మాణం ద్వారా పశువుల సంరక్షణకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధి, రైతు సంక్షేమం, పశుసంవర్ధక రంగ ప్రోత్సాహానికి టీడీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండల టీడీపీ అధ్యక్షుడు మెట్టు శ్రీనివాస రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, కలనూతల గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గ్రామస్థులు గోకులం షెడ్ల నిర్మాణానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మిడ్ డే మీల్

## పనివారు బాధ్యతగా పనిచేయాలి




**నాతవరం, జూన్,01,(ప్రజా ప్రతిభ),**

మిడ్ డే మీల్ కార్మికులు బాధ్యతగా పనిచేయాలని మండల పరిషత్ అధ్యక్షులు సాగిన లక్ష్మణమూర్తి పేర్కొన్నారు సోమవారం జిల్లా పరిషత్ హై స్కూల్లో ఏర్పాటు చేసిన మండలంలో గల మధ్యాహ్న భోజన కార్మికులకు ఏర్పాటు చేసిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పిల్లలకు రుచికరమైన వంటకాలతో మెనూ అమలు చేయాలని ఆయన అన్నారు మధ్యాహ్న భోజన కార్మికులకు వంటల పోటీలను నిర్వహించారు ఈ పోటీల్లో సరుగుడు మోడల్ స్కూల్ విద్యా మిల్ వర్కర్స్ కు ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి జిల్లా పరిషత్ హై స్కూల్, నాతవరం జిల్లా పరిషత్ హై స్కూల్ తృతీయ బహుమతి తీసుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నందిపల్లి, వెంకటరమణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం,ఎస్, శ్రీనివాస్ మండల విద్యాశాఖ అధికారులు బ్రహ్మాజీ కామిరెడ్డి వరహాల బాబు, నాతవరం పిఎసిఎస్ అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం, మండల తెలుగు యువత అధ్యక్షులు పోలుపర్తి సాయి, మాజీ ఎంపిటిసి బంగారు సూరిబాబు మాజీ యూత్ అధ్యక్షులు, శెట్టి లోవ, ఎమ్మార్సీ సిబ్బంది మధ్యాహ్నం భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

### ఎంపీడీవో ఎస్ఎస్ శ్రీనివాస్



**నాతవరం, జూన్, 01,(ప్రజా ప్రతిభ)**

అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ సోమవారం ఎంపీడీవో ఎస్ఎస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు నాతవరం గ్రామం ఇందిరమ్మ మోడల్ కాలనీలో నివసిస్తున్న శెట్టి ముసలి నాయుడు వృద్ధాప్య పెన్షన్ తీసుకుంటూ అకాల మరణం చెందడం జరిగింది . అందులో భాగంగా తన కుటుంబానికి బాసటగా నిలవాలని వెనివెంటనే పింఛన్ మంజూరు చేసి సోమవారం సచివాలయ సిబ్బందితో ఇంటికి వెళ్లి పింఛను పింఛన్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు మాజీ ఎంపిటీసీ బంగారు సూరిబాబు తెలుగుదేశం పార్టీ మాజీ యూత్ అధ్యక్షులు శెట్టిలోవ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# యువతలో క్రీడాస్ఫూర్తి పెంపే లక్ష్యం..

## వేములపేటలో వైఎస్సార్సీపీ యూత్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల ప్రారంభం..






**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్, జూన్ 01, (ప్రజా ప్రతిభ):**

యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు గ్రామీణ స్థాయిలో ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా మార్కాపురం మండలం వేములపేట గ్రామంలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యూత్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, మాజీ ఎమ్మెల్యే, నెల్లూరు పార్లమెంట్ పరిశీలకుడు జంకె వెంకటరెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన ప్రారంభ కార్యక్రమానికి యువకులు, పార్టీ నాయకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తొలుత పోటీలకు హాజరైన నాయకులు క్రీడాకారులతో పరిచయం చేసుకుని వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బ్యాటింగ్ చేసి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉందని, అలాంటి ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. యువత క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, జట్టు భావన వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. యువతకు సరైన దిశానిర్దేశం, ప్రోత్సాహం అందితే వారు రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురాగలరని ఆయన అన్నారు. గ్రామీణ క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. క్రీడలు యువతను చెడు అలవాట్లకు దూరంగా ఉంచి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని వివరించారు. జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ, యువతలో ఉన్న శక్తి, సామర్థ్యాన్ని సృజనాత్మక దిశగా మలచడానికి క్రీడలు ఉత్తమ వేదిక అని అన్నారు. ఇలాంటి పోటీలు గ్రామీణ యువతకు తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. విజయం సాధించాలంటే కష్టపడే తత్వం, ఏకాగ్రత, క్రమశిక్షణ అవసరమని చెప్పారు. క్రీడాకారులు పోటీతత్వాన్ని ఆరోగ్యకరమైన దృక్పథంతో స్వీకరించాలని, ఓటమిని కూడా పాఠంగా తీసుకుని మరింత మెరుగైన ప్రదర్శన కనబరచాలని సూచించారు. గెలుపోటములు సహజమని, పాల్గొనడమే గొప్ప విజయమని అన్నారు. పోటీల్లో పాల్గొంటున్న జట్లకు నిర్వాహకులు అన్ని సౌకర్యాలు కల్పించారు. గ్రామస్థులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై ఆటగాళ్లను ఉత్సాహపరిచారు. మైదానంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. గ్రామీణ యువతలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలను తరచూ నిర్వహించాలని స్థానికులు కోరారు. యువతను క్రీడల వైపు మళ్లించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావచ్చని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన నిర్వాహకులను నాయకులు అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని క్రీడా పోటీలు నిర్వహించి యువతకు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యానికి తావులేదు..

## మీకోసం కార్యక్రమంలో 27 వినతులు స్వీకరణ..





**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్, జూన్ 01, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా, ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను వేగంగా పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం అందించాలనే లక్ష్యంతో మార్కాపురం జిల్లా పోలీసు శాఖ నిర్వహిస్తున్న మీకోసం ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా, చట్టబద్ధంగా వేగవంతమైన చర్యలు చేపట్టాలని అధికారులు స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని డీఎస్పీ యు నాగరాజు, పోలీసు అధికారులు నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి మొత్తం 27 వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రతి ఫిర్యాదుదారుడితో నేరుగా మాట్లాడి వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. వినతిపత్రాల్లో పేర్కొన్న అంశాలను జాగ్రత్తగా పరిశీలించి, చట్టపరమైన పరిధిలో సమగ్ర విచారణ జరిపి త్వరితగతిన పరిష్కారానికి చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. అందిన ప్రతి ఫిర్యాదును సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే పంపించి, ఆలస్యం లేకుండా విచారణ చేపట్టాలని ఆదేశించారు. బాధితులకు న్యాయం జరిగేలా చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం, నిర్లక్ష్యానికి ఎట్టి పరిస్థితుల్లోనూ తావు ఉండకూడదని స్పష్టం చేశారు. నిర్ణీత గడువులోగా ఫిర్యాదుల పరిష్కారంపై స్పష్టమైన నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదును సున్నితంగా పరిగణించి, బాధితులకు ఉపశమనం కలిగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయానికి వ్యక్తిగతంగా హాజరుకాలేని ప్రజలు తమ ఫిర్యాదులను సమీపంలోని పోలీసు స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, ఉప విభాగ కార్యాలయాల ద్వారా కూడా అందజేయవచ్చని అధికారులు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ప్రధానంగా భూ వివాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివాదాలు, మోసపూరిత వ్యవహారాలు, వేధింపులు, సివిల్ తగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ప్రతి సమస్యను ప్రత్యేకంగా పరిశీలించి, చట్టపరమైన పరిష్కారం చూపించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ప్రజల సమస్యలను నేరుగా విని వెంటనే స్పందించడం ద్వారా పోలీసు శాఖపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని పలువురు అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం కలుగుతోందని ఫిర్యాదుదారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సీఐ అల్తాఫ్ హుస్సేన్, గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య, పామూరు సీఐ వినోద్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖ కట్టుబడి ఉందని, ప్రతి ఫిర్యాదును సమయానికి పరిష్కరించేలా చర్యలు మరింత వేగవంతం చేస్తామని అధికారులు స్పష్టం చేశారు. ప్రజల సహకారంతోనే సమర్థవంతమైన సేవలు అందించగలమని పేర్కొన్నారు.

# బేస్తవారిపేటలో మేఘన హోటల్ హవా..

## రుచికి, నాణ్యతకు, సేవకు చిరునామాగా నిలిచిన ఆతిథ్య కేంద్రం..









**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్, జూన్ 01, (ప్రజా ప్రతిభ):**

బేస్తవారిపేట ఆర్కే నగర్ కూడలి ఇప్పుడు రుచిప్రియులకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఉదయం నుంచి రాత్రి వరకు సందడిగా కనిపించే ఈ ప్రాంతంలో మేఘన హోటల్ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. రుచికరమైన వంటకాలు, నాణ్యతకు కట్టుబాటు, పరిశుభ్రతతో కూడిన సేవలతో మేఘన హోటల్ స్థానికంగా విశేష ఆదరణ పొందుతోంది. హోటల్ నిర్వాహకుడు యాలం వెంకటేశ్వర్లు తన అంకితభావంతో ఈ హోటల్‌ను ప్రజల మన్ననలు పొందే స్థాయికి తీసుకువచ్చారు. తన వ్యాపార ప్రయాణాన్ని కష్టంతో ప్రారంభించిన వెంకటేశ్వర్లు, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ముందుకు సాగుతున్నారు. వినియోగదారుల అభిరుచులను దృష్టిలో ఉంచుకుని ప్రతి వంటకాన్ని ప్రత్యేక శ్రద్ధతో తయారు చేయిస్తున్నారు. అందుకే ఒకసారి ఇక్కడ రుచి చూసిన వారు మళ్లీ మళ్లీ రావాలని కోరుకుంటున్నారు. మేఘన హోటల్‌లో లభించే అల్పాహారం, భోజన వంటకాలు, ప్రత్యేక రుచులు వినియోగదారులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఉదయాన్నే వేడి వేడి అల్పాహారాలు, మధ్యాహ్నం రుచికరమైన భోజనం, సాయంత్రం తేలికపాటి వంటకాలు అందుబాటులో ఉండటంతో ప్రతి వర్గం ప్రజలు ఈ హోటల్‌ను ఆశ్రయిస్తున్నారు. శుభ్రతకు పెద్దపీట వేయడం, ఆహార పదార్థాల ఎంపికలో నాణ్యతను పాటించడం వల్ల వినియోగదారుల్లో విశ్వాసం పెరిగింది. పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు మేఘన హోటల్‌కు తరలివస్తున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఇక్కడి వంటకాలను ఆస్వాదిస్తున్నారు. తక్కువ ధరల్లో మంచి రుచి అందుబాటులో ఉండటంతో ఈ హోటల్ ప్రజలకు మరింత చేరువైంది. వ్యాపారంలో విజయాన్ని సాధించినప్పటికీ సేవా కార్యక్రమాల్లోనూ వెంకటేశ్వర్లు ముందంజలో ఉంటున్నారు. పేదలకు అన్నదానం చేయడం, స్థానికంగా జరిగే సామాజిక కార్యక్రమాలకు సహకరించడం, అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో ఎప్పుడూ ముందుండే ఆయన సేవా దృక్పథం స్థానికుల ప్రశంసలను అందుకుంటోంది. వ్యాపారం ద్వారా సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని సమాజానికి తిరిగి అందించాలనే భావనతో ఆయన పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నలుగురికి ఉపయోగపడే పని చేస్తేనే జీవితానికి నిజమైన అర్థం ఉంటుందని ఆయన భావిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. మేఘన హోటల్ వల్ల ఆర్కే నగర్ కూడలికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందని స్థానికులు పేర్కొంటున్నారు. రుచికరమైన వంటకాలతో పాటు ఆప్యాయతతో పలకరించే తీరు కూడా వినియోగదారులను ఆకట్టుకుంటోందని అంటున్నారు. హోటల్‌కు వచ్చే ప్రతి ఒక్కరినీ కుటుంబ సభ్యుల్లా చూసుకోవడం వల్లనే ఈ స్థాయిలో ఆదరణ లభిస్తోందని చెబుతున్నారు. వ్యాపార దక్షత, సేవా గుణం కలగలిపి ముందుకు సాగుతున్న యాలం వెంకటేశ్వర్లు స్థానిక యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. కష్టపడితే విజయాన్ని సాధించవచ్చని, సమాజానికి ఉపయోగపడే మార్గంలో వ్యాపారం నడిపితే ప్రజల మన్ననలు పొందవచ్చని ఆయన నిరూపిస్తున్నారు. రుచికి, నాణ్యతకు, సేవాభావానికి ప్రతీకగా నిలుస్తున్న మేఘన హోటల్ రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి సాధించాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు. బేస్తవారిపేటలో రుచిప్రియుల తొలి ఎంపికగా మేఘన హోటల్ తన ప్రత్యేక స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటోంది.

## పీలా గోవింద్ చేతుల మీదుగా పింఛన్ పంపిణీ



**రేబాక, జూన్ 1(ప్రజా ప్రతిభ) :**

పేదల సేవలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం నాడు రేబాక గ్రామంలో వృద్ధులకు, వితంతువులకు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ చేతుల మీదుగా ఘనంగా జరిగింది. ముందుగా పీలా గోవింద సత్యనారాయణ అర్హులందరికీ పింఛన్లు పంపిణీ చేసి, ప్రభుత్వం చేస్తున్న కృషిని కొనియాడారు. ప్రతి ఒక్క అర్హునికి ప్రతినెల ఒకటో తారీఖున పింఛన్లు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికే దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అంతేకాకుండా అతి త్వరలోనే బి సి ఎస్ సి ఎస్ టి లకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామన్నా తెలుగుదేశం పార్టీ హామీ నెరవేర్చడానికి తెలుగుదేశం పార్టీ కసరత్తు చేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా త్వరలోనే అర్హులైన వృద్ధులకు ,వితంతువులకు, వికలాంగులకు కొత్త పింఛన్లు జారీ చేస్తామని కూడా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ తలారి కాశీ నాయుడు మరియు గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీూా - 16 లో విజయ దుందుభి మోగించిన "నాయుడు లయన్స్"



**మారేడుపూడి, మే 31 (ప్రజా ప్రతిభ) :**

అనకాపల్లి మండలంలో అతి ప్రతిష్టాత్మకమైన క్రికెట్ టోర్నీ మారేడుపూడి ప్రీమియర్ లీగ్ సీజన్- 16 లో నాయుడు లయన్స్ శంకర్ రైజింగ్ హంటర్స్ (ూా=ఎ) పై 4 పరుగుల తేడాతో విజయదుందుభి మోగించింది. 20 ఓవర్ల గల ఈ టోర్నీ ఆది నుంచి అంతం వరకు అత్యంత ఉత్కంఠ భరితంగా సాగింది. మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న నాయుడు లయన్స్ 20 ఓవర్లకు గాను 168 పరుగులు చేసింది. 168 పరుగుల లక్ష చేదనతో బరిలోకి దిగిన హంటర్స్ మంచి స్టార్ట్ అందుకున్నప్పటికీ తర్వాత చెలరేగిన నాయుడు లయన్స్ బౌలర్ల ధాటికి చతికిల పడ్డారు. మిడిల్ ఆర్డర్లో వచ్చిన బ్యాటర్లు హంటర్స్ ను మళ్లీ ఆదుకునే ప్రయత్నం చేసినా నాయుడు లయన్స్ యంగ్ బౌలర్లు హంటర్స్ బ్యాటర్లను పెవిలియన్కు పంపించారు. ఇక మ్యాచ్ చివరి దశకు చేరుకునేసరికి 3 ఓవర్లకు 34 పరుగులు చేయాల్సి ఉండగా 18 వ ఓవర్లో పది పరుగులు చేసి లక్ష్యాన్ని 24 పరులకు తీసుకొచ్చారు హంటర్స్ బాటర్లు. ఇక రెండు ఓవర్లకు 24 పరుగులు చేయాల్సి ఉండగా 19 ఓవర్ లో 13 పరుగులు చేసే లక్ష్యాన్ని 11 పరుగులు తీసుకొచ్చారు హంటర్స్ బాటర్లు. ఇక ఆఖరి ఓవర్ లో 11 పరుగులు చేయాల్సి ఉండగా కేవలం 6 పరుగులు మాత్రమే ఇచ్చి నాలుగు పరుగుల తేడాతో హంటర్స్ పై "లయన్స్" విజయం సాధించింది. ఇక బ్యాటింగ్ విషయానికొస్తే మొదట బ్యాటింగ్ చేసిన 168 పరుగులు చేసిన నాయుడు లయన్స్ ను సంతోష్ కుమార్ 62 పరుగులు, కృష్ణ 27, శంకర్ 21 పరుగులతో రాణించగా, చందు 3 వికెట్లు, సంతోష్ 3 వికెట్లు, కృష్ణ రెండు వికెట్లు తీసి టీమును విజయ తీరాలకు చేర్చారు.

## గవిరెడ్డి రామానాయుడు జన్మదిన వేడుకలు

### రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

### ఘనంగా మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు.. తరలివచ్చిన టిడిపి శ్రేణులు



**మాడుగుల/చీడికాడ ప్రజా ప్రతిభ:**

చీడికాడ మండలంలో అప్పలరాజుపురం గ్రామంలో మాజీ శాసనసభ్యులు గవిరెడ్డి రామానాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని గ్రామంలో భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాడుగుల నియోజకవర్గం శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి ముఖ్య అతిథిగా విచ్చేసి, శిబిరాన్ని సందర్శించారు. రక్తదాతలను అభినందించిన ఎమ్మెల్యే బండారు, గవిరెడ్డి రామానాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో మాజీ టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు చిట్టిమిరెడ్డి సూర్యనారాయణ, మాడుగుల నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు కర్రి సింహాద్రి అప్పలనాయుడు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు గొర్లె దేముళ్ళు, తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త సిహెచ్. మురళీకృష్ణ (బాబ్జి) ఉన్నారు. వీరితో పాటు మండల పరిధిలోని పలువురు టీడీపీ నాయకులు, జనసేన, కూటమి నాయకులు భారీ సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 13వ వర్ధంతి సందర్భంగా కామ్రేడ్ ఎర్రమనాయుడుకు నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు



**గొలుగొండ, జూన్ 1 ప్రజా ప్రతిభ**

గొలుగొండ మండలం క్రిష్ణదేవిపేట లో సిపిఐ మాజీ ఎంపీపీ కామ్రేడ్ లగుడు ఎర్రమ్మ నాయుడు 13.వ వర్ధంతి సందర్భంగా స్థూపం వద్ద పార్టీ శ్రేణులు బంధుమిత్రులు ఘనంగా నివాళులర్పించారు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ పేద బడుగుల ఆశ జ్యోతి కామ్రేడ్ లగుడు ఎర్రమ్మనాయుడు ప్రజా ప్రతినిధిగా మండల సిపిఐ ఎంపీపీగా పనిచేయడం పొడు భూముల సాగులో ఉన్న వారిపై ఫారెస్ట్ దాడులు వీటన్నిటినీ ఎదుర్కొని పోరాడడం, అనేక ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసి ప్రజల మన్నలు పొందారు నేటి పాలకులు ఎక్కడ అన్యాయం జరిగినా చూసి చూడనట్టు కాలం గడుపుతున్నారు తప్ప ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం జరగడం లేదని విమర్శించారు.కామ్రేడ్ కత్తి తాతబ్బాయి ఎర్రమ్మ నాయుడు గారితో సమకాలికుడు ఆయన మాట్లాడుతూ పూర్వ రోజుల్లో కమ్యూనిస్టులు కాలిబాటలో నడుచుకొని పోయి ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేసే వారు అన్యాయాలను ఎదిరించే కమ్యూనిస్టు పార్టీలను వదులుకొని డబ్బు మందు బిర్యానీలు పంచే పార్టీలకే మొగ్గు చూపుతున్నారు అని అన్నారు.సిపిఐ మండల కార్యదర్శి జిల్లా కార్యవర్గ సభ్యులు జి రాధాకృష్ణ మాట్లాడుతూ కామ్రేడ్ మేకా సూరిబాబు స్పూర్తితో కామ్రేడ్ లగుడు ఎర్రమ్మ నాయుడు, కామ్రేడ్ గొడ్డేటి దేముడు అనేక త్యాగాలు చేసి మరణించిన మృతవీరులందర్నీ వాళ్ల ఆశయాలు చరిత్ర నేటి యువతరానికి తెలియదు సీనియర్ పార్టీ శ్రేణులు పార్టీ యువతరానికి వాళ్ల స్పూర్తి తెలియజేయాలని ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు రూపొందించకున్నప్పుడే ఘనంగా నివాళులర్పించినట్టు అవుతుందని అన్నారుఈ కార్యక్రమంలో ఎ.ఐ.టి.యు.సి సీనియర్ నాయకులుఎల్.వి.రమణ,గజ్జలపుసత్యనారాయణ, సిపిఐ మండల నాయకలు మేకా భాస్కరరావు,జి.సత్యనారాయణ,బాబ్జీ,మధు,ఎల్ సత్యనారాయణ,ఎమ్ సత్యనారాయణ, రాంబాబు,బాలరాజు కుటుంబ సభ్యులు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీని కాపాడుకుందాం

## ఎస్సీలకు వంద రోజుల పని కల్పించాలి.

## రాష్ట్ర వ్యవసాయ కూలీ సంఘం అధ్యక్షురాలు డి. రమాదేవి.

**యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్/ డి ప్రసాద్ రెడ్డి,జూన్ 01(ప్రజా ప్రతిభ).**





ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించేందుకు కూలీలు బాధ్యతాయుతంగా పనిచేయాలని, ఎస్సీలకు పూర్తి స్థాయిలో 100 రోజుల పని దినాలు కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ కూలీ సంఘం అధ్యక్షురాలు డి. రమాదేవి ప్రభుత్వ అధికారులను కోరారు. సోమవారం త్రిపురాంతకం మండలంలోని పాత మూడువేల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆమె పరిశీలించి కూలీలతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడిన ఆమె, వారికి వారానికి ఎంత వేతనం నమోదు అవుతోందో, పనులు ఎలా జరుగుతున్నాయో తెలుసుకున్నారు. అయితే వారం రోజులుగా పనులు జరుగుతున్నట్లు నమోదు ఉన్నప్పటికీ, పని జరిగిన ఆనవాళ్లు కనిపించకపోవడంతో ఆశ్చర్యం వ్యక్తం చేశారు.ఉపాధి హామీ పథకంలో పనిచేయకుండా వేతనాలు పొందడం వల్ల భవిష్యత్తులో పథకం నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాన్ని బలహీనపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నాయని ఆరోపించారు. గతంలో పని ప్రదేశాల్లో మజ్జిగ, తాగునీరు, టెంట్లు, ఫస్ట్‌ఎయిడ్ కిట్లు, గడ్డపారలు వంటి సౌకర్యాలు కల్పించేవారని, ప్రస్తుతం వాటిని తొలగించారని తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వ వాటాను 90 శాతం నుంచి 60 శాతానికి తగ్గించడం వల్ల వేతనాల చెల్లింపుల్లో జాప్యం ఏర్పడుతోందని వివరించారు.కూలీలు ఐక్యంగా పనిచేసి తమ కుటుంబాల అభివృద్ధికి ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అనేక ప్రాంతాల్లో దళితులకు 100 రోజుల పని దినాలు కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తూ, అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.సమావేశంలో పలువురు కూలీలు తమ సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. వారానికి రూ.1,000 నుంచి రూ.1,200 మాత్రమే వేతనం అందుతోందని, మాస్టర్ రోల్‌లో పేరు నమోదు చేయడానికి రూ.300 నుంచి రూ.400 వరకు ఇవ్వాల్సి వస్తోందని వాపోయారు. మండల వ్యాప్తంగా ఇదే పరిస్థితి కొనసాగుతోందని తెలిపారు.అలాగే గుడివాడ గ్రామానికి చెందిన కొందరు దళితులు తమకు స్మశాన వాటిక సమస్య ఉందని, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపాలని కోరారు.అనంతరం త్రిపురాంతకంలోని ఎర్రగొండపాలెం ఏరియా ఆసుపత్రిలో పనిచేసిన కొందరు కార్మికులు మూడు సంవత్సరాలుగా తమకు రావాల్సిన గడపల వేతనాలు చెల్లించకుండా ఉద్యోగాల నుంచి తొలగించారని రమాదేవి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆమె, సమస్యను ఉన్నతాధికారులు మరియు లేబర్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# పిజిఆర్ఎస్ / రెవెన్యూ క్లినిక్లకు విశేష స్పందన

**వినతుల పరిష్కారంలో ఆలసత్యం వహిస్తే సహించేదిలేదు**

**పి.జి.ఆర్.ఎస్., రెవెన్యు క్లినిక్కు మొత్తం 214 వినతులు నమెదు**

**రెవెన్యుకు సంబంధించిన 114 వినతులు**

**పెండింగు వినతులను పరిష్కరించి వెంటనే డిస్పోజ్ చేయాలి**

**జిల్లా జాయింటు కలక్టరు సేతు మాధవన్**

**శృంగవరపుకోట జూన్ 1(ప్రజా ప్రతిభ -ఎం.రమణ )**





సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' ( పిజిఆర్ఎస్) మరియు 'రెవెన్యూ క్లినిక్' కార్యక్రమాలకు విశేష స్పందన లభించింది. జిల్లా నలుమూలల నుండి ప్రజలు తరలివచ్చి తమ సమస్కలపై వినతి పత్రాలు, ఫిర్యాదులను అధికారులకు అందజేసారు.

పిజిఆర్ఎస్/రెవెన్యూ క్లినిక్ వినతులపై ఫోకస్: పిజిఆర్ఎస్/రెవెన్యూ క్లినిక్కు అందిన మొత్తం 214 వినతులు నమెదుకాగా అందులో అత్యధికంగా 114 రెవెన్యూ శాఖవే ఉన్నాయి. పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ వినతుల పరిష్కారంలో వేగవంతంగా పనిచేయాలని, పెండింగు వినతులను పరిష్కరించిన వెంటనే డిస్పోజ్ చేయాలని జిల్లా జాయింటు కలక్టరు సేతు మాధవన్ అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ వినతుల పరిష్కారంలో ఆలసత్యం వహిస్తే సహించేది లేదని, వినతులపై సత్వర చర్యలు చేపట్టాలని, రెవెన్యూ సమస్యలు, భూ, సర్వే సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా జాయింటు కలక్టరు ఆదేశించారు. ఎప్పటికప్పుడు పిజిఆర్ఎస్ వినతులను అన్ లైను ద్వారా వెబ్ సైట్ లో చెక్ చేసుకొని, అధికారులు వినతులు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా వచ్చిన వినతులు: రెవెన్యూ: 114, డిఆర్డిఎ-26, పంచాయతీ రాజ్: 10, విద్యుత్-5, గృహ నిర్మాణ శాఖ-5, మున్సిపల్-8, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ-5, గ్రామ సచివాలయ శాఖ-5, విద్య శాఖ-10, ఇతర శాఖలు-26 వినతులు వచ్చాయి. పి.జి.ఆర్.ఎస్. పై డిజిటల్ పర్యవేక్షణ: 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా అందిన కాల్స్ పట్ల బాధ్యతగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంపై అత్యంత శ్రద్ధ వహించాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు అర్జీదారును కలిసి, మాట్లాడిన తర్వాతనే ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఆదేశించారు. అర్జీదారునితో మాట్లాడిన తేదీ, సమయం కూడా వారి రిపోర్ట్ లో నమోదు చేయాలన్నారు. పిజిఆర్ఎస్ టోల్ ఫ్రీ నెంబర్ 1100 పై ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ నెంబర్ కు అందిన కాల్స్ కు కూడా సంబంధిత అధికారి సమాధానం సరైన రీతిలో అందజేయవలసి ఉంటుందన్నారు. ఆర్జిదారుల సమస్యల పరిష్కారంపై సంబంధింత అధికారులను తగు చర్యలు, సత్వర పరిష్కారానిని తగు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, పి.జి.ఆర్.ఎస్ జిల్లా నోడల్ అధికారి ఇ.మురళీ, జిల్లా స్పెషల్ డిప్యూటి కలెక్టర్ ఎస్. వెంకటేశ్వరరావు, కళావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండలాల తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ సర్వే పై తాసిల్దార్ కు మెమోరండం అందజేసిన వైసిపి నాయకులు



**గొలుగొండ, జూన్ 1 ప్రజా ప్రతిభ**

గొలుగొండ మండలంలో రైతులకు ముందస్తు సమాచారం లేకుండా భూములను రి సర్వే చేయడం వల్ల రైతులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని గొలుగొండ మండల జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, వైసీపీ మండల అధ్యక్షులు పాణి శాంతారం పలువురు నాయకులు తాసిల్దార్ కే నూకరాజుకు సోమవారం మెమోరడం అందజేశారు.

# మిషన్ వాత్సల్య స్పాన్సర్షిప్

## ఫోస్టర్ కేర్ పథకం ద్వారా అర్హులైన పిల్లలకు నెలకు రూ.4,000 ఆర్థిక సహాయం

## ఐసిడిఎస్ పిడి బాలమణి

**శృంగవరపుకోట,జూన్ 1. (ప్రజాప్రతిభ -ఎం.రమణ )**

అనాథలు, హెచ్ఐవీ ప్రభావిత కుటుంబాలకు చెందిన పిల్లలు, ఒంటరి తల్లి లేదా తండ్రి సంరక్షణలో ఉన్న పిల్లలు, నిరాదరణకు గురైన పిల్లల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న మిషన్ వాత్సల్య -- స్పాన్సర్షిప్ ఢ ఫోస్టర్ కేర్ పథకం ద్వారా అర్హులైన 18 సంవత్సరాల లోపు పిల్లలకు నెలకు రూ.4,000 చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తుందని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ సాధికారత అధికారి బాలమణి ఒక ప్రకటనలో తెలిపారు.గత ఆర్థిక సంవత్సరం (2025-26)లో విజయనగరం జిల్లాలో ఈ పథకం కింద 412 మంది పిల్లలకు రూ.1.14 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు.2026-27 సంవత్సరానికి సంబంధించి కొత్తగా అర్హులైన పిల్లల గుర్తింపు ప్రక్రియ త్వరలో ప్రారంభం కానుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పనిచేసే కమిటీ ద్వారా పూర్తి పారదర్శకతతో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని పేర్కొన్నారు. ఈ పథకానికి అర్హులైన పిల్లలను గుర్తించి వారికి ప్రయోజనం చేకూరేలా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామ మరియు వార్డు సచివాలయ సిబ్బంది సహకరించాలని కోరారు. అటువంటి వారి వివరాలు సంబంధిత సిడిపిఒ లకు తెలియజేయాలనీ, వారి ద్వారా దరఖాస్తు సమర్పించాలని ఆమె సూచించారు.

# తల్లికి వందనం పథకంనకు ఎన్ పి సి ఐ తో అనుసంధానం చేయాలి

## ఎస్సీ విద్యార్థుల బ్యాంకు/పోస్టల్ ఖాతాలను ఎన్ పి సి ఐ తో లింక్ చేయాలి

## జూన్ 10 వరకు గడువు పొడిగింపు

## జిల్లా ఎస్.సి.సంక్షేమ సాధికారత అధికారి యం .అన్నపూర్ణమ్మ


**శృంగవరపుకోట జూన్ 1.(ప్రజా ప్రతిభ -ఎం.రమణ)**

2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి తల్లికి వందనం పథకం కింద లబ్ధి పొందేదుకు ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం చదువుతున్న అర్హత కలగిగిన ఎస్సీ విద్యార్థులు తమ బ్యాంకు లేదా పోస్టల్ ఖాతాలను ఎన్ పి సి ఐ (నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) జూన్, 10వ తేదిలోగా బ్యాంకు ఖాతాలు ఒపెన్ చేయాలని, అర్హులైన విద్యార్థులు తమ సమీపంలోని యూనియన్ బ్యాంకు లేదంటే పోస్ట్ ఆఫీసులో విద్యార్థి పేరు మీన నూతన అకౌంటు తెరవలని జిల్లా షెడ్యూల్డ్ కులముల సంక్షేమం మరియు సాధికారత అధికారి యం.అన్నపూర్ణమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. తెరవబడిన ఖాతాలను ఎన్ పి సి ఐ తో అనుసంధానంతో తల్లికి వందనం పథకం ప్రయోజనాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ కావడానికి బ్యాంకు ఖాతా ఎన్ పి సి ఐ తో అనుసంధానం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇప్పటికే బ్యాంకు ఖాతా ఉన్న విద్యార్థులు తమ సమీపంలోని బ్యాంకు శాఖ లేదా పోస్టాఫీసును సంప్రదించి ఖాతాలను ఎన్ పి సి ఐ తో అనుసంధానం చేసుకోవాలని సూచించారు. జూన్ 10వ తేదీలోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని, ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు సమీపంలో స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు సచివాలయాల ద్వారా విద్యార్థులు ఆధార్ కార్డుతో పాటు ఆధార్ లింక్ అయిన ఫోన్ నెంబరు కూడా తీసుకెళ్లాలన్నారు. అదేవిధంగా గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించి అర్హులైన విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. లేనిపక్షంలో పథకం ప్రయోజనాలు అందడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# అమరావతిలో జనసేన జన వాణి లో సమస్యల వినతిపత్రం సమర్పించిన

## శృంగవరపుకోట నియోజకవర్గం జనసేన నేత ఒబ్బిన సన్యాసినాయుడు పొల్యూషన్ బాధితులు

**శృంగవరపుకోట జూన్ 1.(ప్రజా ప్రతిభ -ఎం. రమణ)**



అమరావతిలో జనసేన జనవానికి పిర్యాదుచేసిన రాజన్న కాలనీ డంపింగ్ యార్డు సమస్య సోమవారం మంగళగిరిలో జనసేన పార్టీ ఆఫీసు వద్ద జరిగిన జనవాణి లో ఎస్.కోట నియోజకవర్గ జనసేన నేత వబ్బిన సన్యాసి నాయుడు తో కలిసి రాజన్నకోలనీ డంపింగ్యార్డ్ పొల్యూషన్ బాధితులు డంపింగ్ యార్డు తొలగింపు కోరుతూ జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,ఎస్.సి. కార్పొరేషన్ చైర్మెన్ విజయకుమార్ కి వినతిపత్రం సమర్పించగా ,ఆయన జడ్.పి.సి.యి.ఓ.నాగమణి , ఎంపిడిఓ రమణయ్యతో ఫోన్లో డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారము గురించి మాట్లాడారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణతో మాట్లాడి సమస్యపరిశ్కరము చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం స్టేట్ పొల్యూషన్ బోర్డు అధికారి శరవరన్ కి, పంచాయతీరాజ్ కమిషనర్ ఓస్ కి సమస్య పరిష్కారం కోరుతూ వినతిపత్రాలు సమర్పించారు. వారు ఇరువురు సమస్య పరిష్కారం కొరకు ఆదేశాలిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమములో రాజన్నకోలనీ వాసులు మొగ్గ ప్రశాంత్, గోపి ,సత్తిబాబు ,అఖిల్ తదితర పొల్యూషన్ బాధితులు పాల్గొన్నారు

# విశాఖలో జూన్ 6న కంచి యూనివర్సిటీ స్పాట్ అడ్మిషన్స్





విశాఖ బ్యూరో సత్య జూన్ 1 ( ప్రజా ప్రతిభ

శ్రీ కంచి కామకోటి పీఠం శంకరాచార్య స్వామి స్థాపించిన శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వమహావిద్యాలయం (డీమ్డ్ యూనివర్సిటీ), కాంచీపురం లో 2026--27 విద్యా సంవత్సరానికి ఇంజినీరింగ్, ఆయుర్వేదం, మేనేజ్‌మెంట్, లా మహిళలు అలైడ్ హెల్త్ సైన్సెస్, సంస్కృతం, బిఎడ్ ఇతర యూజీ, పీజీ కోర్సులలో ప్రవేశాలు ప్రారంభమైనట్లు ఒక ప్రకటనలో తెలిపారు.గత 33 సంవత్సరాలకు పైగా విజయవంతంగా నిర్వహిస్తున్న ఈ విద్యాలయంలో ప్రవేశాలకోసం జూన్ 6 శనివారం విశాఖపట్నం, ద్వారకానగర్, శ్రీ కంచి కామకోటి శంకర మఠంలో, సాయంత్రం 6.00 గంటల నుండి 8.00 గంటల వరకు స్పాట్ కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జీ శ్రీనివాసు,డీన్ ఆచార్య కే . వెంకట రమణ, పాల్గొని విశ్వవిద్యాలయం, కోర్సులో ప్రవేశ విధానం, ఉపాధి అవకాశాల గురించి వివరాలను తెలియజేస్తారని ప్రకటనలో తెలిపారు.ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా మెరిట్ స్కాలర్‌షిప్ పద్ధతిలో ప్రవేశాలు లభిస్తాయని విద్యార్థులకు శాకాహార భోజనం, జిమ్, ఆధునిక క్రీడా మైదానాలు, ఉత్తమ వసతి సౌకర్యాలు, ఆకర్షణీయమైన ప్లేస్‌మెంట్ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. కంచి యూనివర్సిటీలో ఇంజినీరింగ్ విద్యార్థులలో 70 శాతానికి పైగా తెలుగు రాష్ట్రాలకు చెందినవారే విద్యనభ్యసిస్తున్నారని అర్హతకలిగి ఆసక్తి కలిగిన విద్యార్థులకు తక్షణ స్పాట్ అడ్మిషన్లు లభిస్తాయని ప్రకటనలో తెలిపారు.మరిన్ని వివరాల కోసం డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు,కంచియూనివ.ఏసీ.ఇన్ వెబ్ సైట్ లో లేదా యూనివర్సిటీ కార్యాలయం ఫోన్ నెంబర్ 9629001144, ఆయుర్వేద కోర్సుల వివరాలకు 8098001630, స్థానిక సంప్రదింపులకోసం 98480 90255 నెంబర్ లను సంప్రదించాలని కోరారు.విశాఖపట్నం పరిసర ప్రాంత విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆర్.జె.డబ్ల్యూ.ఏ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు టోపీలు పంపిణీ

## - పట్టణ సీఐ అశోక్ కుమార్

## చేతుల మీదుగా జర్నలిస్టులకు టోపీలు పంపిణీ



నందికొట్కూరు, జూన్ 01, (ప్రజా ప్రతిభ):

రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్, కిమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో సోమవారం నందికొట్కూరు పట్టణంలో అర్బన్ పోలీస్ సర్కిల్ కార్యాలయం నందు సీఐ అశోక్ కుమార్ చేతుల మీదుగా జర్నలిస్టులకు టోపీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకు ప్రధాన ధ్యేయమని తరాల హక్కులను పరిరక్షించేందుకు పత్రికా స్వేచ్ఛ చోదక శక్తిగా నడుం బిగించేందుకు అందరూ తోడ్పాటు అందించాలని కోరారు. పత్రికా స్వేచ్ఛ లోపించిన ప్రజాస్వామ్యం అసంపూర్ణమని, కలం గళానికి స్వేచ్ఛ ఉన్నప్పుడే అది నిజాన్ని నిర్భయంగా ప్రజల ముందు ఉంచగలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు సాక్షి నగేష్, ప్రైమ్ 9టీవీ జయరాజు, నంది పత్రిక గోపి, ఏబిఎన్ సురేష్, ఆంధ్రప్రభ రూరల్ మద్దూరు స్వామన్న, క్యాపిటల్ వాయిస్ నాగరాజు, ప్రభ ఖలీల్, ప్రజా వార్త హరి, వైకే టీవీ ఉమర్, తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ విద్యాసంస్థపై చర్యలు తీసుకోవాలి

## ప్రవేట్ టీచర్లకు, విద్యార్థులను వేధిస్తున్నవిద్యా సంస్థ

## తహశీల్దార్ శ్రీనివాసులుకు వినతిపత్రం

## అందించిన పిడిఎస్యూ జిల్లా కార్యదర్శి ఆది

నందికొట్కూరు, జూన్ 01, (ప్రజా ప్రతిభ):

నారాయణ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని పిడిఎస్యూ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారక వేదిక కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులుకు పిడిఎస్యు విద్యార్థి బృందం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యూ జిల్లా కార్యదర్శి కే.ఆది మాట్లాడుతూ విద్యార్థులకు సెలవులు ఇచ్చిన టీచర్లకు సెలవులు ఇవ్వకుండా అడ్మిషన్ల పేరుతో ప్రైవేట్ టీచర్లను విద్యాసంస్థలు తీవ్ర మనోవేదనకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. టీచర్లకు అడ్మిషన్ టార్గెట్ ఇచ్చి మీరు కచ్చితంగా అడ్మిషన్స్ చేయాల్సిందే అని హుకుం జారీ చేశారు అని వారు అన్నారు. టీచర్ల మనోభావాలను దెబ్బతీస్తున్నారని, అలాగే అడ్మిషన్ చేసిన విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి విద్యాసంస్థల మొదలు కాకముందే బుక్స్ ఫీజులని యూనిఫామ్ ఫీజులని తల్లిదండ్రులను ఫీజుల పేరుతో వేధిస్తున్నారని వారన్నారు. వెంటనే ఆ విద్యాసంస్థ పై చర్యలు తీసుకొని విద్యార్థి తల్లిదండ్రులకు, ప్రైవేటు టీచర్లకు న్యాయం చేయాలని వారు కోరారు లేని పక్షంలో విద్యాసంస్థ ముందే ధర్నా చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ డివిజన్ సహాయ కార్యదర్శి శ్యాం నాయక్, ఉపాధ్యక్షుడు అజయ్, జగన్, తదితరులు పాల్గొన్నారు.




# బర్మా కాలనీ మరియు పుణ్యగిరిలో లబ్ధిదారులకు

## పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

శృంగవరపు కోట, జూన్ 1.(ప్రజా ప్రతిభ -ఎం. రమణ )





కూటమి ప్రభుత్వం నిరుపేదలు, వృద్ధుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని శృంగవరపుకోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి అన్నారు. ఎస్.కోట టౌన్ పరిధిలోని బర్మా కాలనీ మరియు పుణ్యగిరి లో సోమవారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి స్వయంగా పెన్షన్ డబ్బులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లలితకుమారి మాట్లాడుతూ.. అవ్వాతాతలు, అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో పెన్షన్లు అందజేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ముసలితనంలో ఆసరాగా నిలిచే సంక్షేమ ఫలాలను నేరుగా లబ్ధిదారుల చేతుల్లో పెట్టినప్పుడు వారి ముఖాల్లో చూసే ఆనందమే ప్రభుత్వానికి నిజమైన బలమని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నియోజకవర్గ సమగ్ర అభివృద్ధితో పాటు, సంక్షేమ పథకాలను పారదర్శకంగా ప్రజల చెంతకు చేరుస్తున్నామని చెప్పారు.ఎన్షన్లు అందుకున్న వృద్ధులు, మహిళలు లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వచ్చి పెన్షన్ అందించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆప్యాయంగా దీవించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు డోకుల అచ్చం నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి వెంకన్న, ఐటీడీపి స్టేట్ సెక్రటరీ చక్కా కిరణ్ కుమార్, దాసరి కార్పొరేషన్ డైరెక్ట్ నానిగిరి రమనాజీ, గనివాడ బంగారు నాయుడు, టౌన్ పార్టీ జనరల్ సెక్రటరీ కాపుగంటి వాసు, మండల పార్టీ ఆర్గనైజంగ్ సెక్రటరీ పొట్నూరు అప్పలరాజు (సాయి రామ్) మండల బీసీ సెల్ అధ్యక్షులు బడిగంటి రవి, రాజేంద్ర, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది మరియు వార్డు అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన స్పార్టన్ బ్యాడ్మింటన్ సమ్మర్ కోచింగ్ క్యాంప్

## ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి సీనియర్ నాయకులు కోళ్ల బాలాజీ అప్పలరాంప్రసాద్ మరియు రాష్ట్ర దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ.






శృంగవరపుకోట,జూన్ 1.(ప్రజా ప్రతిభ- ఎం.రమణ)

స్థానిక స్పార్టన్ బ్యాడ్మింటన్ అకాడమీ నందు నిర్వహించిన 'బ్యాడ్మింటన్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ - 2026' దిగ్విజయంగా పూర్తియినట్లు కోచ్ మోహన్ రాజ్ తెలిపారు. ఈ క్యాంప్ ముగింపు వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.ఈ సందర్భంగా శ్రీ రాంప్రసాద్ మాట్లాడుతూ, క్యాంప్‌లో శిక్షణ పొందిన పిల్లలందరూ భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. తద్వారా మన నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన పిల్లలకు పిలుపునిచ్చారు.జాతీయ స్థాయి క్రీడాకారులకు అభినందనలు ఇదే వేదికపై, స్పార్టన్ అకాడమీలో శిక్షణ పొందుతూ జాతీయ స్థాయి పోటీలలో రాణించిన జె. శ్రియాదేవి, ఎమ్. తరుణ్ లను దుశ్శాలువతో సత్కరించి, కప్పులను అందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం, ఈ సమ్మర్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతుల ప్రధానం జరిగింది.ఈ కార్యక్రమంలో స్టేడియం నిర్వాహకులు విజయరామరాజు, రెడ్డి శ్రీహరి, ప్రసాద్, ఎస్ కోట మండల పార్టీ అధ్యక్షులు డోకుల అచ్చం నాయుడు, ఐటీడీపి స్టేట్ సెక్రటరీ చక్క కిరణ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి వెంకన్న, దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ గనివాడ బంగారు నాయుడు, సరిపల్లి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కానిస్టేబుల్ ఖాజా కు సన్మానం

## ఉత్తమ పోలీస్ ఏ.ఖాజా కు ఘనంగా సన్మానం

## ఘనంగా వీడ్కోలు పలికిన ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు

నంద్యాల బ్యూరో జూన్ 01 ప్రజా ప్రతిభ :







నంద్యాల జిల్లా పాములపాడు మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో బదిలీపై వెళ్తున్న సిబ్బంది అందించిన సేవలు మరువలేనివని అన్నారు. విధి నిర్వహణలో వారు చూపిన అంకితభావం, క్రమశిక్షణ తోటి సిబ్బందికి స్ఫూర్తి దాయకమని దయానికం , పోలీస్ స్టేషన్ నుంచి వెలుగోడు పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లిన ఉత్తమ పోలీస్ ఏ.ఖాజా కు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.షేక్షా అలీ, మండల కో ఆప్షన్ మెంబర్ సయ్యద్.ముర్తుజాఅలీ, అభిమానులు శాలువాలు కప్పి పూలమాల వేసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు ఎస్.షేక్షాఅలీ కాంగ్రెస్ కో ఆప్షన్ మెంబర్ ఎస్.ముర్తుజాఅలీ, డివిఎంసి మెంబర్ ఎల్.నాగరాజు, కే.అంకన్న మాల మహానాడు సయ్యద్ బాషా వైఎస్ఆర్సిపి, సిపిఎం పార్టీ నాయకులు డి.స్వామన్న, టి.వెంకటేశ్వరరావు, జూటూరు తిరుపతయ్య వాల్మీకి లు మాట్లాడుతూ మన కానిస్టేబుల్ ఏ.ఖాజా ఏ పోలీస్ స్టేషన్లో పనిచేసిన కూడా తన విధులు సిన్సియారిటీగా నిర్వహిస్తూ, నీతి, నిజాయితీగా, నిష్పక్షపాతంగా, సామరస్యంగా పనిచేయడం జరిగిందన్నారు. ఆయన సేవలను గుర్తించి గత స్వాతంత్ర దినోత్సవం రోజు జిల్లా కలెక్టర్ ఉత్తమ పోలీస్ ప్రశంసా పత్రాన్ని ప్రధానం చేయడం జరిగిందన్నారు. పోలీస్ అనే గర్వం లేకుండా అధికారులతో, ప్రజా ప్రతినిధులతో, ప్రజా సంఘాల నాయకులతో, ప్రజలతో స్నేహ పూర్వకంగా ఫ్రెండ్లీ పోలీసు కు నిదర్శనంగా ఉత్తమ సేవలు అందించడం ఎంతో గర్వకారణం అన్నారు. ఆయన భవిష్యత్తులో ప్రమోషన్లు పొంది ప్రజలకు ఒక మంచి పోలీసు అధికారి గా సేవలందించాలని ఆ దేవుని ప్రార్థిస్తూ కోరుకోవడం జరిగింది. మండలంలోని పోలీసు స్టేషన్ లో పని చేయడం తమకు మంచి అనుభూతిని ఇచ్చిందని, తోటి సిబ్బంది అలాగే ఉన్నతాధికారులు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రగూడూరు టిడిపి నాయకుడు మంజుల నాగార్జున, ప్రజా సంఘాల నాయకులు మైమాకర్, జాకీర్, సోషల్ మీడియా ప్రతినిధులు గోవిందు, మోసే, నాగ స్వామి నాయక్, ఎస్.షర్ఫుద్దీన్ అలీ, మహబూబ్ బాషా, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ముస్లింల పట్ల వివక్ష చూపిస్తున్న కూటమి ప్రభుత్వం

## ప్రారంభానికి నోచుకోని షాదీఖానా భవనం

## ప్రజలకు అందుబాటులోకి తేవాలని సీపీఐ డిమాండ్



నందికొట్కూరు, జూన్ 01, (ప్రజా ప్రతిభ):

నందికొట్కూరు పట్టణంలోని కేజీ రహదారిలో నిర్మించిన షాదీఖానా భవనం నిర్మాణం పూర్తయి చాలా కాలం గడిచినా ఇప్పటికీ ప్రారంభించకపోవడం దారుణమని, ముస్లిం మైనార్టీల కూటమి ప్రభుత్వం వివక్ష చూపిస్తుందనిసీపీఐ జిల్లా కార్యదర్శి రఘురామ మూర్తి విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్వహించిన పర్యటనలో సీపీఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు తో కలిసి షాదీఖాన భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రఘురామమూర్తి, శ్రీనివాసులు మాట్లాడుతూ ఆధిపత్య పోరు కారణంగా ప్రజా అవసరాల కోసం నిర్మించిన భవనం నిరుపయోగంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమంలో భాగంగా ఆత్మకూర్ వెళ్లే ప్రధాన రహదారిపై నిర్మించిన షాదీఖానా భవనాన్ని పరిశీలించి, ఇప్పటివరకు ప్రజలకు అందుబాటులోకి తీసుకురాకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి శంకుస్థాపన చేయగా, అనంతరం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నిర్మాణం పూర్తయినప్పటికీ ప్రజలకు అందుబాటులోకి రాకపోవడం విచారకరమన్నారు. భవన ప్రారంభం ఆలస్యం కావడం వల్ల ప్రజలకు ఉపయోగపడాల్సిన వసతి నిరుపయోగంగా మారిందని విమర్శించారు. ఇప్పటికైనా పాలకులు, సంబంధిత అధికారులు దృష్టి సారించి షాదీఖానా భవనాన్ని త్వరితగతిన ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు శేషన్న, నవీన్, ఏఐటీయూసీ నాయకులు అహమ్మద్, ఫిరోజ్, షేక్ షాహిద్, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ లేక.. ఆధారం లేక.!!

**అడవి బిడ్డల బతుకులు బుగ్గిపాలు !**

**రుద్రకోడూరు చెంచుగూడెంలో దీనగాథ:**

**78 ఏళ్ల స్వతంత్ర భారతంలోనూ బిచ్చమెత్తుకుంటున్న గిరిజనులు**

**ఆధార్ కార్డులు లేక ఆగిపోయిన సంక్షేమ ఫలాలు..**

**ఐటీడీఏ అధికారులు స్పందించాలన్న జవహర్ నాయక్**

**అగ్నిప్రమాదంలో కాలిన గుర్తింపు కార్డులు..**

**దశాబ్ద కాలంగా అంధకారంలోనే చెంచు గిరిజన కుటుంబాలు**





**నంద్యాల బ్యూరో జూన్ 01 , ప్రజా ప్రతిభ :**

నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలంలోని రుద్రకోడూరు చెంచుగూడెంకు చెందిన ఒక చెంచు గిరిజన కుటుంబం ఆధార్ కార్డులు లేక, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందక అనుభవిస్తున్న నరకయాతన వర్ణనాతీతమని గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు జవహర్ నాయక్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నాడు ఆయన రుద్రకోడూరు చెంచుగూడెంలో పర్యటించి,స్థానిక చెంచు గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జవహర్ నాయక్ మాట్లాడుతూ రుద్రకోడూరు చెంచుగూడెంకు చెందిన గుళ్ళ ఈదమ్మ, ఆమె కుటుంబ సభ్యులు గుళ్ళ వెంకటేష్, గుళ్ళ మూగెమ్మ, గుళ్ళ తాండ్రిటి, దాసరి అంకమ్మలు 2007వ సంవత్సరంలో జీవనోపాధి కోసం గుంటూరు జిల్లా వెల్దుర్తి మండలంలోని గంగిరెడ్డి కుంట చెంచు కాలనీకి వలస వెళ్లారని తెలిపారు. అక్కడ కొన్ని సంవత్సరాల పాటు జీవనం కొనసాగించిన తరుణంలో, ప్రమాదవశాత్తు వారి కొట్టం (గుడిసె) కాలిపోయిందని, ఆ మంటల్లోనే వారికి సర్వస్వమైన ఆధార్ కార్డులు కూడా బూడిదయ్యాయని పేర్కొన్నారు. తిరిగి 2014వ సంవత్సరం నుంచి వారు రుద్రకోడూరు చెంచుగూడెంలోనే నివాసం ఉంటున్నప్పటికీ నిరక్షరాస్యత, అవగాహన లోపం వల్ల తిరిగి ఆధార్ కార్డులు చేయించుకోలేకపోయారని అన్నారు. ఈ ఫలితంగా వీరికి ఎటువంటి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందడం లేదని, పొట్టకూటి కోసం శ్రీశైలం క్షేత్రం భక్తుల వద్ద, కాలినడకన వెళ్లే భక్తుల వద్ద బిచ్చమెత్తుకొని దీనంగా జీవిస్తున్నామని ఆ బాధితులు కన్నీరుమున్నీరయ్యారని జవహర్ నాయక్ వివరించారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడచినా, అడవి బిడ్డలకు మాత్రం ఇంకా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సక్రమంగా అందకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా సంబందించిన ఐటీడీఏ అధికారులు, జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి, నల్లమల అడవి చుట్టుపక్కల ప్రాంతాల్లో దీనస్థితిలో గడుపుతున్న చెంచు గిరిజనుల పరిస్థితులపై ప్రత్యేక సర్వే నిర్వహించాలని ఆయన కోరారు.. ఆధార్ కార్డులు లేని వారికి వెంటనే నమోదు ప్రక్రియ పూర్తి చేసి, రేషన్ కార్డులు, ఓటర్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. అలాగే సదరు నిరుపేద గిరిజన కుటుంబాలకు సొంత గృహాలు నిర్మించి, జీవనోపాధి కల్పించేలా ప్రత్యేక సంక్షేమ చర్యలు తీసుకోవాలని, అధికారులు కార్యాలయాలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో చెంచు గిరిజనుల సమస్యలు గుర్తించి పరిష్కరించాలని ఆయన అధికారులను కోరారు.

# ఇంటింటికీ చేరుతున్న సంక్షేమ ఫలాలు

**హైలెట్ పాయింట్లు**

**బర్రింకలపాడులో సామాజిక పెన్షన్ల పంపిణీ**

**లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**

**పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని వెల్లడి**



**జీలుగుమిల్లి, జూన్ 01 (ప్రజా ప్రతిభ):**

జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామంలో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా వృద్ధులు, వితంతువులు, వికలాంగుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక పెన్షన్ పథకం పేద కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే పెన్షన్లు అందించడం ద్వారా వారికి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ఈ సందర్భంగా చిర్రి బాలరాజు మాట్లాడుతూ సామాజిక పెన్షన్ అనేది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా వృద్ధులు, బలహీన వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న భరోసా అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. గతంలో పెన్షన్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఉండేవని, ప్రస్తుతం పారదర్శకంగా, సమయపాలనతో ఇంటి వద్దకే పెన్షన్లు అందజేయడం జరుగుతోందని పేర్కొన్నారు.ప్రజల సంక్షేమమేప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రతి అర్హుడికి ప్రభుత్వ సేవలు చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. పెన్షన్లు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి నెలా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇంటి వద్దకే పెన్షన్ అందడం వల్ల ఎంతో ఉపశమనం కలుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

# చేగొండపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**హైలెట్ పాయింట్లు**

**లబ్ధిదారులకు ఇంటి వద్దే పెన్షన్లు అందజేసిన కొవ్వాసు జగదీశ్వరి**

**పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వెల్లడి**

**వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఆర్థిక భరోసాగా ఎన్టీఆర్ భరోసా**



**పోలవరం ప్రతినిధి, జూన్ 01 (ప్రజా ప్రతిభ):**

పోలవరం మండలం చేగొండపల్లి గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. గ్రామంలోని వృద్ధులు, వితంతువులు, వికలాంగుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పెన్షన్లు అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. పెన్షన్ అనేది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా బలహీన వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న భరోసా అని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న లబ్ధిదారులకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో ఇంటి వద్దకే పెన్షన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రజల సంక్షేమం, సామాజిక భద్రతకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. పెన్షన్లు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి నెలా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇంటి వద్దకే పెన్షన్ అందడం వల్ల ఎంతో ఉపశమనం కలుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శక్తి యాప్, పోక్సో చట్టంపై అవగాహన

**మహిళల భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు**

**శక్తి యాప్ వినియోగంపై వివరించిన పోలీసులు**

**పోక్సో చట్టం అంశాలపై గ్రామ ప్రజలకు సూచనలు**

**జీలుగుమిల్లి, జూన్ 01 (ప్రజా ప్రతిభ) :**

జీలుగుమిల్లి గ్రామంలో మహిళల భద్రత, శక్తి యాప్ వినియోగం మరియు పోక్సో చట్టంపై జీలుగుమిల్లి పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వి. క్రాంతి కుమార్ పాల్గొని మహిళలు, యువత మరియు గ్రామ ప్రజలకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. మహిళలపై వేధింపులు, మోసాలు, బెదిరింపులు లేదా ఇతర నేరాలు జరిగినప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన శక్తి యాప్ ఉపయోగాలు, అత్యవసర పరిస్థితుల్లో పొందగల సహాయం గురించి వివరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ మహిళలు తమ హక్కులు, చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. చిన్నారుల రక్షణ కోసం అమలులో ఉన్న పోక్సో చట్టంలోని నిబంధనలను వివరించి, బాలలపై జరిగే నేరాలను అరికట్టడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళల భద్రత, చిన్నారుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ మహిళలు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలీసుల సూచనలను ఆసక్తిగా విన్నారు.



# పంట దగ్ధంతో రైతుకు భారీ నష్టం

**హైలెట్ పాయింట్లు**

**సిరివారిగూడెంలో రెండు ఎకరాల మొక్కజొన్న పంట దగ్ధం**

**రైతుకు నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి**

**కాలిన పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు**



**జీలుగుమిల్లి, జూన్ 01 (ప్రజా ప్రతిభ):**

జీలుగుమిల్లి పంచాయతీ పరిధిలోని సిరివారిగూడెం గ్రామంలో రైతు గొల్లపల్లి రవికి చెందిన రెండు ఎకరాల వాణిజ్య మొక్కజొన్న పంట అగ్నిప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనతో రైతుకు గణనీయమైన ఆర్థిక నష్టం వాటిల్లింది. సాగు ఖర్చులు అధికంగా పెట్టి పండించిన పంట ఒక్కసారిగా మంటల్లో కాలిపోవడంతో రైతు కుటుంబం ఆందోళనకు గురైంది. పంట నష్టాన్ని గుర్తించి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.సమాచారం అందుకున్న మండల వ్యవసాయ అధికారి కే. గంగాధర్ సంఘటనా స్థలానికి చేరుకుని కాలిన మొక్కజొన్న పొలాన్ని పరిశీలించారు. పంట నష్టానికి సంబంధించిన వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక పంపించారు. రైతుకు నష్టపరిహారం మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు నివేదించినట్లు తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

# క్షయ వ్యాధి నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం






**గోకవరం జూన్ 01 ( ప్రజా ప్రతిభ)**

గోకవరం మండలం గుమ్మాల్లదొడ్డి గ్రామంలో సోమవారం 100 రోజుల టీబి ముక్త్ భారత్ అభియాన్ జన్ భగీదారి కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా పీహెచ్ సి వైద్యాధికారి తిరన్ మాట్లాడుతూ క్షయ వ్యాధి అంతానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. క్షయ వ్యాధి ప్రాణాంతకం కాదని మందులతో చికిత్స చేసి నయం చేయవచ్చని అవగాహన కల్పించారు.. మండలంలో ఎంపిక కాబడిన హైరిస్క్ గ్రామాలలో మొబైల్ షహ్యాండ్ హెల్డ్ ఎక్సరే మెషిన్ తో ఎక్సరే లు తీయడం జరుగుతుందన్నారు. గ్రామంలో వారికి స్క్రీనింగ్ చేసి అవసరమైన వారికి ఎక్సరేలతో పాటు నాట్ టెస్టులు చేస్తారని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎస్. టి. ఎస్ శ్రీనివాస్ , ఎస్. టి. ఎల్. ఎస్ అమృత, ఎమ్. ఎల్. హెచ్. పి జానకి, ఏ. ఎన్. ఎమ్ సుధారాణి,ఆశాలు సత్యవేణి, యు.దేవి తదితరులు పాల్గొన్నారు..

## గ్రంథాలయంలో

# వేసవి విజ్ఞాన తరగతులు




**ప్రత్తిపాడు/తుని, జూన్ 01 (ప్రజా ప్రతిభ)**

పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన వినోద తరగతులకు ముఖ్య అతిథిగా సోమవారం ఉపాధ్యాయులు మామిడి రాము విచ్చేశారు.ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ విద్యార్థులు గురువుల యందు భక్తిని అలవర్చుకోవాలని అన్నారు.అనంతరం పిల్లల మేదస్సును పెంచే ఆటలను,చిత్రలేఖనం తరగతులను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తృతీయ శ్రేణి గ్రంథాలయ పాలకుడు కవికొండల సత్యనారాయణ,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురజారపు శ్రీనుకి

# నూతన పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే బత్తుల

**కోరుకొండ జూన్ 01 (ప్రజా ప్రతిభ)**

రాజానగరం మండలం నందరాడ గ్రామానికి చెందిన గురజారపు శ్రీను ఫైలేరియా వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకుని వారిని పలకరించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని వైద్యుల సూచన మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ అనంతరం వారికి ప్రభుత్వం నుండి మంజూరు అయిన పెన్షన్ రూ.10,000/- లు అందజేయడం జరిగిందిలి .ఈ కార్యక్రమంలో వీరి వెంట జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్లాయాజిస్ క్లబ్ ఇండియా నిర్వహించిన

### తెలుగు ఉభయ రాష్ట్రాల

### స్టేట్ ఛాంపియన్షిప్ 2026 లో సత్తా చాటిన గోకవరం విద్యార్థులు






**గోకవరం జూన్ 01 (ప్రజా ప్రతిభ)**


కాకినాడ లో జరిగిన ఓపెన్ స్టేట్ బాడ్మింటన్ ఛాంపియన్షిప్ 2026 లో గోకవరం లా బ్యాట్మెంటన్ అకాడమీ గోకవరం విద్యార్థులు పాల్గొని వివిధ కేటగిరి లో విజయం సాధించారు అండర్ 11 డబుల్స్ విభాగంలో పోసిన సాయి గణేష్ మరియు జి. రాజు ప్రణీత్ అద్భుతమైన ఆటను ప్రదర్శించి థర్డ్ ప్లేస్ లో విజయం సాధించారు అండర్ 15 విభాగంలో.ా. పవన్ సాయి బెస్ట్ ప్లేయర్ గా నిలిచారు. సుమారు 600 మంది ప్లేయర్స్ పాల్గొన్న ఈ టోర్నమెంట్ లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన ప్లేయర్స్ ను లా బాడ్మింటన్ ఇండోర్ స్టేడియం చైర్మన్ ఎం. ప్రతాప్ రెడ్డి మరియు కోచ్ ఐ. సాయి ప్రసాద్ , సీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలియజేశారు.

## చంద్రబాబు అంటేనే సంక్షేమం

### రూ.4000 నుండి రూ.15000 వరకు

### పెన్షన్ ఇస్తున్న ఘనత చంద్రబాబుదే

### ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ..





**గోకవరం జూన్ 01 (ప్రజా ప్రతిభ)**


సంక్షేమాన్ని,అభివృద్ధిని సమపాలల్లో ముందుకు తీసుకువెళ్లగలిగిన సత్తా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే ఉందని ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ టిడిపి పొలిట్ సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. సామాజిక పెన్షన్ల పంపిణీలో భాగంగా గోకవరం మండలం తిరుమలాయపాలెం గ్రామంలో ఎమ్మెల్యే నెహ్రూ వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దకు ఆయన స్వయంగా వెళ్లి పెన్షన్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ దేశంలోనే పెన్షన్ అధిక మొత్తంలో ఇస్తున్న రాష్ట్ర ప్రదేశ్ మాత్రమేనని అన్నారు. ఒకేసారి రూ.4వేలు రూపాయలు పెంచిన ఘనత చంద్రబాబుకి దక్కుతుందని, అదేవిధంగా రూ. 15 వేలు వరకు చంద్రబాబు నాయుడు పెన్షన్ అందిస్తున్నారని ఇది దేశానికే తలమానికమని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము, మండల కన్వీనర్ పిల్ల చంటిబాబు, జగ్గంపేట మండల కన్వీనర్ జీను మణిబాబు, తిరుమలయపాలెం గ్రామ మాజీ సర్పంచ్ పురంశెట్టి శివాజీ, మండల ప్రధాన కార్యదర్శి భరత్, భూపతిపురం స్కూల్ చైర్మన్ గళ్ళ రాము, ఉంగరాల గణేష్, దొరబాబు, కోడూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు

## భరోసాగా వైసీపీ నేత ముదునూరి

**ప్రత్తిపాడు/తుని, జూన్01 (ప్రజా ప్రతిభ) :**

ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకుడు,నరసాపురం పార్లమెంట్ పరిశీలకుడు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు సోమవారం ప్రత్తిపాడు మండలంలోని ఒమ్మంగి,ధర్మవరం గ్రామాల్లో పర్యటించి ఇటీవల కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలను పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి,మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఒమ్మంగి గ్రామంలో ఇటీవల అకాల మరణం చెందిన ఓరుగంటి సత్యనారాయణ (దొర) కుటుంబ సభ్యులను పరామర్శించిన మురళీకృష్ణంరాజు వారికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు.కుటుంబానికి ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు.అనంతరం అదే గ్రామానికి చెందిన అర్జంపూడి చంటిబ్బాయి భార్య వరాలమ్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు.అలాగే ధర్మవరం గ్రామంలో సర్పంచ్ బెంతుకుర్తి సుశీల భర్త,వైఎస్సార్సీపీ నేత బెంతుకుర్తి అబ్బాయి మృతి పట్ల సంతాపం తెలియజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.బాధిత కుటుంబాలు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ పార్టీ తరపున అండదండలు ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు గంటా గంగబాబు,ముమ్మిడి వీరబాబు,తోలేటి శేఖర్,గంటా లచ్చబాబు (బుజ్జి), సుంకర తమ్మారావు,గంటా చిట్టిబాబు,నార్లంక వెంకన్నబాబు,దారా నూకరాజు,మిత్తన వీరబాబు,సుంకర రాంబాబు, అర్జంపూడి రాంబాబు,వారా బాలరాజు,కోలా తాతబాబు, జువ్వల దొరబాబు,దాడి పుత్తయ్య,రాపా అప్పన్న తదితరులు పాల్గొన్నారు.



### ఎమ్మెల్యే కురుగొండ్ల ఆధ్వర్యంలో

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ...

### గ్రామ అభివృద్ధికి రూ. 1 కోటి 14 లక్షలు మంజూరు: ఎమ్మెల్యే కురుగొండ్ల....

**వెంకటగిరి,జూన్ 1(ప్రజా ప్రతిభ ):**

తిరుపతి జిల్లా, డక్కిలి మండలం, వెలికల్లు గ్రామ సచివాలయంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి, లబ్ధిదారులకు స్వయంగా పింఛను నగదును అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల మాట్లాడుతూ, గత ప్రభుత్వం పింఛన్లను నెలలో 15 లేదా 20వ తేదీన ఇచ్చేదని, కానీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పేదలను గుర్తించి ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీ చేస్తున్నామని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో అభివృద్ధి కుంటుపడిందని, రోడ్లన్నీ గుంతలమయంగా మారాయని విమర్శించిన ఆయన, 2029 నాటికి నియోజకవర్గంలో గుంతలు లేని రోడ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.వెలికల్లు గ్రామ పంచాయతీకి మంజూరైన నిధుల వివరాలు:గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం మొత్తం రూ. 1 కోటి 14 లక్షలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే ప్రకటించారు.మొత్తం పింఛన్లు: 330లి (వృద్ధాప్య-134, వితంతు-112, వికలాంగుల-62, ఇతరులు-22) ప్రతి నెలా పింఛన్ల పంపిణీకిలి వెచ్చిస్తున్న నగదు: రూ. 14,85,500,సిమెంట్ రోడ్ల నిర్మాణం కోసం: రూ. 14 లక్షలు.హెల్త్ సెంటర్ కోసం: రూ. 15 లక్షలు.చెత్త సేకరణ, ఎరువుల తయారీ షెడ్ (ఎస్. డిబేల్యూ, పీసీ ) కోసం: రూ. 1,50,000.చెరువుల పనుల (ఆర్. ఆర్. ఆర్ ) కోసం: రూ. 70 లక్షలు.ఎఫ్. డి ఆర్ పనుల కోసం: రూ. 14 లక్షలు.

**రైతులకు సాగునీటి భరోసా:**

ఎంతో కాలంగా స్థానిక చెరువులకు నీరు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వర్షాధారంపైనే ఆధారపడాల్సి వస్తోందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి శాశ్వత పరిష్కారంగా చెరువును నింపేందుకు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయించామని, అలాగే రూ. 40 లక్షలతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కూడా మంజూరు చేశామని తెలిపారు. రైతులకు ఎప్పుడూ నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకునే పూర్తి బాధ్యత తనదేనని శ్రీ కురుగొండ్ల రామకృష్ణ గారు రైతులకు భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు,ా్రజా అధ్యక్షులు, మండల వైస్ ఎంపీపీ, మండల నాయకులు, ఎంపీడీఓ గ్రామ ప్రజలు, లబ్ధిదారులు, అధికారులు మరియు నాయకులు పాల్గొన్నారు.



### పేదల సంక్షేమమే

# ధ్యేయంగా చంద్రబాబు ప్రభుత్వం

### వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల...

**వెంకటగిరి, జూన్1,(ప్రజా ప్రతిభ ):**

రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, పేద ప్రజలను అన్ని రకాలుగా ఆదుకోవాలనేదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పమని వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు.సోమవారం వెంకటగిరిలోని పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సి. యం. ఆర్. ఎఫ్ ) నియోజకవర్గం స్థాయిలో ఈ విడత 54 చెక్కులు 59 లక్షల 13 వేలు వచ్చియిుండగా ఆయన చేతుల మీదుగా వెంకటగిరి టౌన్, రూరల్ బాలయపల్లి, డక్కిలి మండలాలకు సంబంధించి 26మందికి 36 లక్షలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందులు పడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రజలు దరఖాస్తు చేసుకున్న నివేదికలను సీఎం గారి దృష్టికి తీసుకెళ్లి, ప్రతి నెల చెక్కులను మంజూరు చేయిస్తున్నామని తెలిపారు.

**గత ప్రభుత్వ వైఫల్యం:**

2019 నుండి 2024 వరకు గత పాలకుల పరిపాలనలో పేదలను ఆదుకున్న దాఖలాలు ఎక్కడా లేవని విమర్శించారు. ఎన్నికల ముందు మాటలు చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక పేదలను విస్మరించారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గానికి వెంకటగిరి టౌన్, రూరల్ మండలము, బాలాయపల్లి, డక్కిలి మండలము లోని పలువురు లబ్ధిదారులకు ఆర్థిక సహాయ పత్రాలను అందజేశారు.లబ్ధిదారులు తమకు అండగా నిలిచిన సీఎం చంద్రబాబు నాయుడు కి , ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కి కృతజ్ఞతలు తెలియజేశారు.



### ప్రభుత్వ స్థలాలు కబ్జా

# చేసేవారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి..

**వెంకటగిరి,జూన్ 1(ప్రజా ప్రతిభ ):**

వెంకటగిరి పట్టణంలో ఇటీవల కోట్లాది రూపాయల విలువైన స్థలాలను ల్యాండ్ మాఫియా ఫేక్ రికార్డు తయారుచేసి కబ్జా చేస్తున్నారని ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కమిటీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తూర్పారబట్టింది. ఒక ముఠా సమితి స్థలాలను కాజేయడానికి ప్రయత్నిస్తే మరొక ముఠా జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్ ని ఆన్లైన్లో తమ పేర్లను నమోదు చేయించుకున్నారని, వీరే త్రిభువని సెంటర్లోని అమ్మవారిపేట సర్వే నంబర్ 227/10లోని 48 సెంట్ల భూమిని కూడా కబ్జా చేసి అమ్మకాలు మొదలుపెట్టారని కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం జరిగిన పీజీఆర్ఎస్ లో తాహసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ప్రైవేటు వ్యక్తుల పేర్లు తొలగించి ఆన్ లైన్ లో జిల్లా పరిషత్ హై స్కూల్ ని పట్టాదారుగా, అనుభవదారుగా నమోదు చేయాలని తహసిల్దార్ ని కోరారు.అనంతరం కమిటీ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ పెరియవరం సర్వేనెంబర్ 161-3 లో వున్న 5 ఎకరాల 29 సెంట్లు జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్ స్థలానికి తప్పుడు పత్రాలతో తమ సొంతం చేసుకునేందుకు ఆన్లైన్లో 5 మంది పేర్లను నమోదు చేయించుకున్నారని అన్నారు. ఈ స్థలంపై వీరు రెండుసార్లు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయగా వీరు సమర్పించిన పత్రాలు నకిలీవని తేలడంతో రెండు పిటిషన్లను హైకోర్టు కొట్టి వేసిందని అన్నారు.ఈ సందర్భంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా కలెక్టర్ ఈ స్థలం జిల్లా పరిషత్ హైస్కూల్ కి చెందినదని ప్రొసీడింగ్స్ కూడా ఇచ్చారు. ఈ పత్రాలను దాచిపెట్టి తిరిగి నకిలీ పత్రాలతో హైకోర్టులో మరొక పిటిషన్ దాఖలు చేశారని మొత్తం రికార్డుని పరిశీలించి రెవెన్యూ అధికారులు హైకోర్టుకు సమర్పించాలన్నారు. అలాగే సమితి స్థలాలను కూడా తప్పుడు పత్రాలతో కోర్టుకెళ్లిన ముఠా నకిలీ పట్టాలు తయారుచేసి రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రభుత్వం జోక్యం చేసుకొని రిజిస్ట్రేషన్లు జరగకుండా చూడాలన్నారు. తప్పుడు పత్రాలు ఇస్తున్న అధికారులపై, తయారు చేయించుకుంటున్న మాఫియాపై క్రిమినల్ కేసులు బనాయించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ జోక్యం చేసుకుని సిఐడి, విజిలెన్స్ విచారణలు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కమిటీ సభ్యులు అల్లం రాజా,జి.కృష్ణారెడ్డి, వివి రమణయ్య, సిహెచ్ చిన ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.



### మోడల్ కాలనీ నీటి సమస్య

# పరిష్కారానికి నూతన బోరు ఏర్పాటు

**కుప్పం, జూన్ -1(ప్రజా ప్రతిభ)**

కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా నూతన బోరు ఏర్పాటు పనులకు ఆదివారం టీడీపీ నేతలు పూజా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షుడు పి.ఎస్. మునిరత్నం, పీఎంకే ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు సూచనలతో కుప్పం మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాసరావు సహకారంతో 11వ క్లస్టర్ పరిధిలో 11వ క్లస్టర్ ఇన్‌చార్జి కన్నన్ ఆధ్వర్యంలో మోడల్ కాలనీలో నూతన బోరు ఏర్పాటు పనులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రాంత ప్రజలు కొంతకాలంగా తాగునీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సమస్యను సంబంధిత ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి బోరు ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు నాయకులు తెలిపారు. బోరు ఏర్పాటు పూర్తయిన అనంతరం కాలనీలోని కుటుంబాలకు తగినంత తాగునీరు అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే పరిష్కరించడం కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి వార్డు, ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పనలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మోడల్ కాలనీలో నూతన బోరు ఏర్పాటు కావడంతో దీర్ఘకాలంగా ఉన్న నీటి సమస్యకు పరిష్కారం లభించనుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి సహకరిస్తున్న నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమగళ్, సత్యేంద్ర శేఖర్, అల్లాబకాష్ , గనివుల్లా, సోమశేఖర్,శానాజ్,యల్లప్ప,నాగభూషణం,చిట్టిబాబు,మంజునాథ్, టిడిపిపార్టీ నాయకులు,కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజల నుంచి అందుతున్న
# పతి ఫిర్యాదు వినతిని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

**కడ పీడీ వికాస్ మర్మత్**
**ప్రభుత్వ సంక్షేమ పథకాల సకాలంలో**
**ప్రజలకు అందేలా అధికారులు బాధ్యతతో**
**పనిచేయాలి.**







**కుప్పం, జూన్ -1(ప్రజా ప్రతిభ):**

ప్రజలకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల ఫలాలు సకాలంలో అందేలా అధికారులు మరింత బాధ్యతతో పనిచేయాలని కడ పీడీ వికాస్ మర్మత్ సూచించారు.ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించి ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం కుప్పం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మట్, ఐఏఎస్ , అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు రాజులు పాల్గొని ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమానికి వివిధ శాఖల డివిజనల్ స్థాయి అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మొత్తం సుమారు 40 వినతులు, ఫిర్యాదులు అందాయి. అందిన వినతుల్లో రెవెన్యూ (సిసిఎల్ ఎ) శాఖకు సంబంధించినవి 14, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖకు 3, సర్వే సెటిల్‌మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖకు 3, పోలీస్ శాఖకు 2, సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (ఎస్ఇఆర్ పి)కు 1, స్వర్ణ గ్రామం-స్వర్ణ వార్డు (ఎస్ జి ఎస్ డబ్ల్యూ)కు 1, గ్రామీణ నీటి సరఫరా శాఖకు 1, ప్రజారోగ్య శాఖకు 1, ఏపీ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ కు 1, ఏపీఐఐసీ కు 1 వినతి అందగా, మిగిలిన వినతులు ఇతర శాఖలకు సంబంధించినవిగా ఉన్నాయి. అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మట్, ఐఏఎస్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రజల నుంచి అందుతున్న ప్రతి ఫిర్యాదు, వినతిని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేదా జాప్యానికి తావివ్వకూడదని ఆదేశించారు.ప్రజలకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల ఫలాలు సకాలంలో అందేలా అధికారులు మరింత బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వంపై ప్రజల్లో సానుకూల దృక్పథం పెంపొందించేలా, ప్రజా సమస్యలను మానవీయ దృక్పథంతో పరిష్కరించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు.

# ఎన్టీఆర్ భరోసా
# పింఛన్ల పంపిణీలో కార్యక్రమంలో

## పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షుడు ఎన్. వెంకటరమణ



**రామ కుప్పం జూన్ 1 (ప్రజా ప్రతిభ)**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈరోజు నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. వెంకటరమణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో సంక్షేమం మరియు అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు. పింఛన్లపై ఆధారపడి జీవిస్తున్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులు మరియు ఇతర లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రతి నెలా 1వ తేదీ ఉదయాన్నే పింఛన్లు అందించేలా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని పేర్కొన్నారు.ప్రజల సంక్షేమం విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ పింఛన్ పంపిణీని నిరంతరాయంగా కొనసాగించడం కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని శ్రీ ఎన్. వెంకటరమణ అన్నారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ, సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వాన్ని ప్రజలు ఆదరిస్తున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీ కేవీఆర్ గారు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు

# గిరిజన ఆణిముత్యం లక్ష్మీకు
# జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ అభినందన

## డాక్టరేట్ పబ్లికేషన్ పుస్తకం నీ
## ఆవిష్కరించిన జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ.,



**పాడేరు న్యూస్ :అరకులోయ, జూన్ 01(ప్రజాప్రతిభ ):**

అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గ జిమాడుగులు మండలానికి చెందిన గడుతురు పంచాయితీ చిన్నవానిపాలెం గ్రామానికి చెందిన ఆదివాసి ఆణిముత్యం విద్యావంతురాలు డాక్టర్ లక్ష్మీ కూడా పాడేరు కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ కు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఆమె విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ లో అరకు కాఫీపై చేసిన అధ్యయనంలో భాగంగా డాక్టరేట్ పట్టా పొందారు, ఇంట్లో భాగంగానే డాక్టరేట్ పబ్లికేషన్ (బుక్) పుస్తకం ని ఆమె చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆమెకు అభినందించారు, గిరిజన ప్రాంతంలో ఉన్నత విద్యావంతురాలుగా చదివి ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు పొందిన అరకు కాఫీపై పీహెచ్ డీ చేయడం ఎంతో అభినందనీయమన్నారు భవిష్యత్తులో నీ ముందడుగుకు సాధ్యమైనంత వరకు సహకరిస్తామని నీకు చూసి మరి ఎంతోమంది ఉన్నత విద్యావంతులుగా తయారవ్వాలని ఆమె కోరారు

# రాజానగరం నియోజకవర్గంలో పెన్షన్ల పండుగ..

## ఉదయం నుండే మొదలైన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం..
## కోరుకొండ మండలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో
## పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ .
## అప్లై చేసుకున్న కొద్ది రోజుల్లోనే కొత్త పెన్షన్లు
## అందిస్తున్నాం... ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ.







**రాజనగరం జూన్ 01 (ప్రజా ప్రతిభ)**

రాజానగరం నియోజకవర్గంలో పలువురు లబ్దిదారులకు పేదలకు సేవలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా కోరుకొండ మండలం దోసకాయలపల్లి గ్రామానికి చెందిన పలువురికి స్వయంగా పింఛన్ అందజేసి, ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా మీకు మేమున్నాం అంటూ భరోసా ఇచ్చిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీలో ఏపీ ప్రభుత్వం ఒక పండుగలా నిర్వహిస్తుందని..భర్త చనిపోతే వెంటనే భార్యకు పెన్షన్ అందించేలా చర్యలు చేపట్టిందని.. గతంలో 6 నెలలకు ఒకసారి కొత్త పెన్షన్లు మంజూరు చేసేవారని కానీ ఇప్పుడు కొత్తగా పెన్షన్ మంజూరు విధానంలో కీలక మార్పులు తీసుకువచ్చి లబ్దిదారులకు పెన్షన్ అందేలా చేస్తున్నామని.. గఅంకితభావం, నిబద్ధత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సొంతమని పేర్కొన్నారు.లిఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, పాల్గొన్నారు.

## అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్
## రేటింగ్ లో వెంకటగిరి విద్యార్థుల ఉత్తమ ప్రతిభ...



కలవకొల్లు మధుశ్రీతన్ — కలవ డమరేష్

**వెంకటగిరి, జూన్ 1(ప్రజా ప్రతిభ ):**

వెంకటగిరి చెందిన ఇద్దరు విజయ్ చెస్ అకాడమీ విద్యార్థులు వెంకటగిరి చరిత్రలో మొదటి సారి అంతర్జాతీయ స్థాయి చెస్ రేటింగ్ లో ఉత్తమ శ్రేణి ప్రతిభ సాధించారు. ఈ ఫలితాలు ప్రపంచ వ్యాప్తంగా విడుదల అయ్యాయి. వీటిలో వెంకటగిరి మోడల్ స్కూల్ కి చెందిన కలవ డమరేష్ (1498) వెంకటగిరి మదర్ అకాడమీ స్కూల్ కు చెందిన మధు శ్రీతన కలవకొల్లు (1442) రేటింగ్ సాధించారు.వెంకటగిరి విజయ్ చెస్ అకాడమీ అధినేత నర్రా విజయ్ మాట్లాడుతూ చెస్ టోర్నమెంట్ గత నెల ఈ సందర్భంగా చెన్నై నెహ్రూ స్టేడియం లో మూడు రోజుల పాటు జరిగిందని,మొదటి అంతర్జాతీయ రేటింగ్ చెస్ టోర్నమెంట్ లో నే తమ అకాడమీ విద్యార్థులు ఈ ఘనత సాధించడం చాలా సంతోషకరమని తెలిపారు.గతంలో వీరు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి చెస్ పోటీల్లో ప్రతిభ చాటారని విజయ్ తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా నూతన పింఛన్ల
## పంపిణీలో కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా నాయకులు





**గుడుపల్లి జూన్ 1 (ప్రజా ప్రతిభ)**

నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ ప్రకాష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో సంక్షేమం మరియు అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు. పింఛన్లపై ఆధారపడి జీవిస్తున్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులు మరియు ఇతర లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రతి నెలా 1వ తేదీ ఉదయాన్నే పింఛన్లు అందించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని పేర్కొన్నారు.ప్రజల సంక్షేమం విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ పింఛన్ పంపిణీని నిరంతరాయంగా కొనసాగించడం కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ, సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వాన్ని ప్రజలు ఆదరిస్తున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చంద్రప్ప, వెంకటేష్ మంజు, వెంకటాచలం,సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు

## గిరిజన వాడల్లో చిన్నారుల
## సంక్షేమమే ఎం.వి. రావు ఫౌండేషన్ లక్ష్యం

### వడదెబ్బ తగలకుండా హోమియో మందులు పంపిణీ.
### కిశోర బాలికలకు పౌష్టికాహారం పంపిణీ.
### అంగన్వాడీ కేంద్రానికి విద్యాసామాగ్రి పంపిణీ

**చిట్టమూరు జూన్ 01 ప్రజా ప్రతిభ**

తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం గుణపాడు పంచాయతీ పరిధిలోని గిరిజన కాలనీలోని అంగనవాడి కేంద్రంలో చిన్నారులకు పెద్దలకు కిశోర బాలికలకు వడదెబ్బ విషయమై అవగాహన సదస్సు జరిగింది.అనంతరం వడదెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా వాడే హోమియో మందులను కాలనీవాసులకు పంపిణీ చేశారు.తదుపరి అంగన్వాడి కేంద్రం పరిధిలో ఉన్న కిశోర బాలికలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. అంగన్వాడి కేంద్రం పరిధిలో ఉన్న చిన్నారులకు విద్యాసామాగ్రి పలకలు, చాపలను అందజేశారు.ఈ గిరిజన కాలనీలో ఎవరికి ఏ సహకారం కావాలన్నా పూర్తిస్థాయిలో అందిస్తానని లీలా మోహన్ కృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం. వి. రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లేదా అమౌంట్ కృష్ణ కార్యదర్శి ఎం విజయలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్త అరుణ, కవిత, కిషోర్ బాలికలు చిన్నారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# అరకులోయ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపల్ గా

## బాధ్యతలు స్వీకరించిన డా. ఆర్. కుసుమకుమారి.





**అరకులోయ, జూన్ 1 ( ప్రజా ప్రతిభ ):**

అరకు లోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో నూతన ప్రిన్సిపాల్ గా పదవీ బాధ్యతలను డా.. ఆర్ . కుసుమ కుమారి స్వీకరించారు. ఆమె గతంలో డా. వి. యస్.కృష్ణ ప్రభుత్వ డిగ్రీ,పిజి కళాశాలలో సేవలందిస్తూ పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా కళాశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది నూతన ప్రిన్సిపాల్‌ను పుష్పగుచ్ఛాలతో ఘనంగా స్వాగతించారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, కళాశాల అభివృద్ధి, విద్యార్థుల శ్రేయస్సు మరియు విద్యా ప్రమాణాల పెంపు కోసం తమ సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. నూతన ప్రిన్సిపాల్ డా. ఆర్. కుసుమ కుమారి నాయకత్వంలో కళాశాల మరింత అభివృద్ధి సాధించి ఉన్నత విద్యా ప్రమాణాలను చేరుకుంటుందని సిబ్బంది ఆశాభావం వ్యక్తం చేశారు. ఆమెకు కళాశాల కుటుంబ సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం





**రామకుప్పం జూన్ 1 (ప్రజా ప్రతిభ)**

రామకుప్పం పంచాయతీ మిట్టపల్లి గ్రామంలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతినెల ఒకటో తారీఖున ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం మరియు సంజీవిని హెల్త్ డిజిటల్ కార్డు నో బాధితులకు పంపిణీ చేస్తున్న మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుశ్రీ జ. ఆంజనేయ రెడ్డి కుప్పం ఏరియా హాస్పిటల్ డైరెక్టర్ మరియు రామకుప్పం గ్రామ కమిటీ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి మాజీ ఎంపీటీసీ జి శ్రీనివాసులు స్కూల్ చైర్మన్ బూత్ కన్వీనర్ చలపతి లక్ష్మీనారాయణ గారు నరేష్ ఏఎన్ఎం పుష్పలత మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# దేశంలోనే అతి పెద్ద సంక్షేమ కార్యక్రమం "ఎన్టీఆర్ భరోసా పెన్షన్"

**కుప్పం,జూన్ -1(ప్రజా ప్రతిభ):**

దేశంలోనే అతి పెద్ద సంక్షేమ కార్యక్రమం "ఎన్టీఆర్ భరోసా పెన్షన్" అని నియోజకవర్గ ఐటీడీపీ నాయకుడు ఇ.ఆర్.బి. బాలాజి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుప్పం మండల పరిధిలోని క్రిష్ణదాసనపల్లి పంచాయతి, వరమనూరు గ్రామంలో పేదల సేవలో – ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను స్థానిక నాయకులతో కలిసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ప్రతి నెలా ఒకటో తేదీనే లబ్ధిదారులకు క్రమం తప్పకుండా పెన్షన్లు అందించాలనే ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా, జూన్ 1వ తేదీ ఉదయాన్నే సచివాలయ ఉద్యోగులు, కూటమి నాయకులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రం పేద ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అద్భుతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. ఎంతటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఈ ప్రభుత్వానికి లబ్ధిదారులు, ప్రజలు ప్రతి ఒక్కరూ పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన కోరారు.



# అవార్డు మరింత బాధ్యతను పెంచింది..

## సామాజిక సేవకు గుర్తింపుగా మహబూబ్ వలికి జాతీయ పురస్కారం..

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్, జూన్ 01, (ప్రజా ప్రతిభ):**

జాతీయ స్థాయి పురస్కారం అందుకోవడం తనపై మరింత బాధ్యతను పెంచిందని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి తెలిపారు. సమాజ సేవను మరింత విస్తృతంగా కొనసాగించేందుకు ఈ గుర్తింపు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని హుబ్లీ నగరంలో నిర్వహించిన జాతీయ పురస్కార ప్రదానోత్సవంలో డాక్టర్ షేక్ మహబూబ్ వలికి ప్రతిష్ఠాత్మక జాతీయ పురస్కారం అందజేశారు. ఈ నెల 30న జరిగిన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖులను సత్కరించారు. అందులో అగ్రగామిగా నిలిచిన పది మంది ప్రముఖుల్లో డాక్టర్ మహబూబ్ వలి చోటు దక్కించుకోవడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఇప్పటివరకు ఆయన అందుకున్న పురస్కారాల సంఖ్య 115కు చేరింది. ఇది ఆయన సామాజిక సేవా ప్రస్థానానికి లభించిన విశిష్ట గుర్తింపుగా భావిస్తున్నారు. సామాజిక సేవ, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజల్లో చైతన్యం కల్పించే కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న ఆయన సేవలను గుర్తించి ఈ పురస్కారం ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. భారత సైన్యంలో రెండు దశాబ్దాలకు పైగా సేవలందించిన మహబూబ్ వలి, పదవీ విరమణ అనంతరం కూడా ప్రజా సేవనే ధ్యేయంగా తీసుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం, సామాజిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం, ప్రజా హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేయడం ఆయన ప్రత్యేకతగా నిలిచిందని కార్యక్రమంలో పలువురు అభిప్రాయపడ్డారు. ఆయన సేవలను గుర్తించిన పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు కీలక బాధ్యతలను అప్పగించాయి. వివిధ ప్రజా సంక్షేమ సంస్థల్లో రాష్ట్ర స్థాయి బాధ్యతలు నిర్వహిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేస్తున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తూ సేవా కార్యక్రమాలను




విస్తరించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ పురస్కారం అందించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ గుర్తింపు సమాజంలో మరింత సేవ చేయడానికి ఉత్సాహాన్ని పెంచిందన్నారు. పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతే తన లక్ష్యమని స్పష్టం చేశారు. డాక్టర్ షేక్ మహబూబ్ వలి జాతీయ పురస్కారం అందుకోవడంపై రాజకీయ, సామాజిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు, అభిమానులు అభినందనలు తెలిపారు. ఈ గుర్తింపు ఉమ్మడి ప్రకాశం జిల్లాకు గర్వకారణమని కొనియాడారు.

# ఘనంగా అంగన్వాడి పిలుస్తుంది కార్యక్రమం

**పలమనేరు జూన్ 1( ప్రజా ప్రతిభ)**

'పట్టణంలో అర్బన్ సెక్టార్ కాకా తోపు సచివాలయం నందు అంగన్వాడి పిలుస్తుంది కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ నజ్మా సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సిడిపిఓ ఉమారాణి ముఖ్య అతిథులుగా హాజరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఉమారాణి మాట్లాడుతూ అంగన్వాడి పిలుస్తుంది కార్యక్రమాన్ని ప్రజలకు అవగాహన కల్పించడానికి బ్యానర్లు పట్టుకొని నినాదాలు చేసుకుంటూ పుర వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జూన్ 1 నుండి 20వ తేదీ వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా మూడు సంవత్సరము పూర్తి అయిన పిల్లలను, ఆరు సంవత్సరాలు వారిని ఎన్రోల్మెంట్ డ్రైవ్ ద్వారా గుర్తిస్తామన్నారు. ప్రతి ఇంటికి డ్రైవ్ చేసి అంగన్వాడీ కేంద్రాల్లో చేపట్టే కార్యక్రమాలను ప్రతి తల్లికి అవగాహన కల్పిస్తామని వివరించారు. సూపర్వైజర్ నజ్మా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో అంగన్వాడి కేంద్రంలో మౌలిక వసతులు కల్పించడం జరిగింది అన్నారు. దాంతోపాటు అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లలకు ఆటలు, పాటలు నాణ్యమైన విద్యను






అందించడానికి ఇప్పటికే అంగనవాడి వర్కర్లకు శిక్షణలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# పభుత్వ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపల్ గా డా శంకర్‌బాధ్యతలు స్వీకరణ

**కుప్పం, జూన్ -1(ప్రజా ప్రతిభ):**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పం నందు నూతన ప్రిన్సిపల్ గా డా బి శంకర్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఎఫ్ ఏ సి ప్రిన్సిపల్ గా ఉన్న ఎల్ బి ప్రదీప్ కుమార్ ప్రిన్సిపల్ కి ఘనంగా స్వాగతం పలికి బాధ్యతలు అప్పగించారు. కొత్తగా విచ్చేసిన ప్రిన్సిపల్ ఇంతకు పూర్వం అనకాపల్లి జిల్లా సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న ఆంగ్ల అధ్యాపకులు పనిచేస్తూ పదోన్నతి పై ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రావడం జరిగింది. సోమవారం రోజున పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మాట్లాడుతూ, కళాశాల అభివృద్ధికి, విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు. అలాగే అనంతపూర్ జిల్లా ఆర్ట్స్ కళాశాలలో సూపరిండెంట్ గా పనిచేస్తున్న రామసుబ్బమ్మ పదోన్నతిపై అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా మే ఒకటవ తేదీన పదవీ బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక అధ్యాపకేతరులు నూతనంగా విచ్చేసిన ప్రిన్సిపల్ కి అలాగే అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.



# దండపల్లెలో అంగన్వాడి పిలుస్తుంది కార్యక్రమం

**పలమనేరు జూన్ 1( ప్రజా ప్రతిభ)**

గంగవరం మండలం దండపల్లి గ్రామంలో ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి పిలుస్తుంది కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పా సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సిడిపిఓ ఉమారాణి ముఖ్య అతిథులుగా హాజరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఉమారాణి మాట్లాడుతూ అంగన్వాడి పిలుస్తుంది కార్యక్రమాన్ని ప్రజలకు అవగాహన కల్పించడానికి బ్యానర్లు పట్టుకొని నినాదాలు చేసుకుంటూ పుర వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జూన్ 1 నుండి 20వ తేదీ వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా మూడు సంవత్సరము పూర్తి అయిన పిల్లలను, ఆరు సంవత్సరాలు వారిని ఎన్రోల్మెంట్ డ్రైవ్ ద్వారా గుర్తిస్తామన్నారు. ప్రతి ఇంటికి డ్రైవ్ చేసి అంగన్వాడీ కేంద్రాల్లో చేపట్టే కార్యక్రమాలను ప్రతి తల్లికి అవగాహన కల్పిస్తామని వివరించారు. సూపర్వైజర్ పుష్పా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో అంగన్వాడి కేంద్రంలో మౌలిక వసతులు కల్పించడం జరిగింది అన్నారు. దాంతోపాటు అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లలకు ఆటలు, పాటలు నాణ్యమైన విద్యను అందించడానికి






ఇప్పటికే అంగనవాడి వర్కర్లకు శిక్షణలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# దేవి ప్రసాద్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం...

## టోర్నమెంట్ ని ప్రారంభించిన కోరుకొండ సీఐ, గోకవరం ఎస్ఐలు...

**గోకవరం జూన్ 01 (ప్రజా ప్రతిభ)**

మండల కేంద్రమైన గోకవరం గ్రామంలో స్థానిక డ్రైవర్స్ కాలనీలో ఎం.కె. టీం అధినేత కర్రీ సూర్య మణికంఠ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేవి ప్రసాద్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను సోమవారం సాయంత్రం కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ జీవివిఎస్ మూర్తి మరియు గోకవరం ఎస్ఐ వి.ఎన్.వి. పవన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉత్సాహాన్ని కలిగి ఉండొచ్చని,యువత క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా క్రీడల ద్వారా వారిని సన్మార్గంలో నడిపించేందుకు ఇటువంటి టోర్నమెంట్లు దోహదం చేస్తాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జి.పి.ఎల్ (గోకవరం ప్రీమియర్ లీగ్) లో పాల్గొనే క్రికెట్ జట్టులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం క్రీడాకారులు మరియు డ్రైవర్స్ కాలనీ యువతతో కలిసి తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నర్సింహా కిషోర్ ఆదేశాల మేరకు యూత్ కనెక్ట్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసులు యువతతో మమేకమై వారికి పలు సూచనలు చేశారు. సైబర్ క్రైమ్, గంజాయి, మద్యం, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు పై యువత అప్రమత్తంగా ఉండాలని, యువత సమాజం పట్ల బాధ్యతగా మెలగాలని యువతకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ దోసపాటి సుబ్బారావు, అరిసెపు రాజ్ కుమార్, తేమ్మలపూడి పోలరాజుఎంకె టీం సభ్యులు ఆయన జాజుల నరసింహమూర్తి, కోలా చరణ్ రాజు, మాదే హనుమంతరావు, నాగారపు వెంకట చందు, చంద్రపాటి లోవ గోపాల్, మేడిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు...








- బ్లాక్ డ్రెస్‌లో అందాల విందు
- లేటెస్ట్ ఫోటోషూట్‌తో నెటిజన్లను ఫిదా చేసిన అందాల భామ

## బ్లాక్ మ్యాజిక్‌తో మంత్రముగ్ధులను చేస్తున్న ప్రగ్యా

**టాకీస్:** అందం, అభినయంతో పాటు చిరునవ్వుతో అభిమానుల హృదయాలను దోచుకున్న ప్రగ్యా జైస్వాల్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. తెరపై తన నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ, సోషల్ మీడియాలోనూ అదే జోరు కొనసాగిస్తోంది.

మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన ప్రగ్యా, కాలేజీ రోజుల్లోనే పలు అందాల పోటీల్లో పాల్గొని విజయాలు సాధించింది. ఆ తర్వాత సినీ రంగంలోకి అడుగుపెట్టి తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.

ప్రస్తుతం బాలీవుడ్ అవకాశాలతో బిజీగా ఉన్న ఈ అందాల తార, అభిమానుల కోసం తరచూ కొత్త ఫోటోషూట్‌లను పంచుకుంటోంది. తాజాగా బ్లాక్ కలర్ బాడీకాన్ డ్రెస్‌లో మెరిసిపోయిన ప్రగ్యా, తన గ్లామర్‌తో సోషల్ మీడియాను షేక్ చేసింది. నటాషా బోత్రా స్టైల్ చేసిన ఈ అవుట్‌ఫిట్‌లో ఆమె అందం మరింత రెట్టింపైంది.

ఈ ఫోటోలకు "బ్లాక్ మ్యాజిక్" అనే క్యాప్షన్ జోడించిన ప్రగ్యా, తన స్టైలిష్ లుక్స్‌తో అభిమానులను కట్టిపడేసింది. బ్లాక్ డ్రెస్‌లో హోయలు పోతూ ఇచ్చిన ఫోజులు ప్రస్తుతం నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

"బ్లాక్ డ్రెస్‌లో ప్రగ్యా... అందాల మాయాజాలం!" అంటూ అభిమానులు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

## వెంకీ మూవీతో దేవయాని కెరీర్‌కు కొత్త మలుపు!

**టాకీస్:** ఓటీటీ వేదికగా ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న నటి దేవయాని శర్మ ఇప్పుడు తన కెరీర్‌లోనే అతిపెద్ద అవకాశాన్ని అందుకున్నట్లు సినీ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. విక్టరీ వెంకటేష్ హీరోగా, త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రంలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

ఢిల్లీకి చెందిన ఈ అందాల భామ 'సేవ్ ది టైగర్స్' వెబ్ సిరీస్‌తో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది. తన సహజ నటన, ఆకట్టుకునే స్క్రీన్ ప్రెజెన్స్‌తో మంచి గుర్తింపు సంపాదించిన దేవయాని, ఇప్పుడు వెబ్ సిరీస్‌లను దాటి వెండితెరపై తన సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది.

ఇప్పటికే శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో దేవయాని పాత్రకు కథలో ప్రత్యేక ప్రాధాన్యం ఉన్నట్లు సమాచారం. ఇటీవల సోషల్ మీడియాలో ఆమె చేసిన వ్యాఖ్యలు కూడా ఈ వార్తలకు మరింత బలం చేకూర్చాయి. షూటింగ్‌లో ఇప్పటికే జాయిన్ అయినట్లు టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి.

సినిమాలో ఆమె పాత్ర కథను మలుపు తిప్పే విధంగా ఉండొచ్చన్న ప్రచారం సాగుతోంది. అదే నిజమైతే దేవయాని శర్మకు ఇది కెరీర్ టర్నింగ్ పాయింట్‌గా మారే అవకాశం ఉంది. వెంకటేష్-త్రివిక్రమ్ వంటి క్రేజీ కాంబినేషన్‌లో తన నటనతో మెప్పిస్తే, టాలీవుడ్‌లో ఆమెకు వరుస అవకాశాలు దక్కడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



- విక్టరీ వెంకటేష్ మూవీలో దేవయాని శర్మకు గోల్డెన్ ఛాన్స్
- త్రివిక్రమ్-వెంకీ కాంబోలో కీలక పాత్ర
- హిట్ కొడితే టాలీవుడ్‌లో వరుస అవకాశాలు ఖాయం

## వేదిక అందాలకు అలలూ ఫిదా


- మోంటే కార్లో బీచ్‌లో హాట్ హాట్ ఫోజులు
- గ్లామర్ డోస్ పెంచేసిన 'బాణం' హీరోయిన్


**టాకీస్:** ఒకప్పుడు వెండితెరపై అమాయక పాత్రలతో ప్రేక్షకులను అలరించిన అందాల భామ వేదిక ఇప్పుడు సోషల్ మీడియాలో గ్లామర్ డోస్ పెంచి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. హీరో నారా రోహిత్ సరసన వచ్చిన బాణం సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు సంపాదించింది.

ఆ తర్వాత వరుస చిత్రాల్లో నటించిన వేదిక, ముఖ్యంగా రాఘవ లారెన్స్ దర్శకత్వంలో తెరకెక్కిన కాంచన 2 చిత్రంతో విశేషమైన క్రేజ్‌ను దక్కించుకుంది. అయితే ఆ సినిమా భారీ విజయాన్ని అందుకున్నప్పటికీ టాలీవుడ్‌లో ఆశించిన స్థాయిలో అవకాశాలు మాత్రం ఆమెను వరించలేదు.

దీంతో వెండితెరపై కంటే సోషల్ మీడియాపైనే ఎక్కువ దృష్టి సారించిన వేదిక, తన లేటెస్ట్ ఫోటోషూట్లతో నెటిజన్లను ఆకట్టుకుంటోంది. బికినీలు, స్విమ్‌సూట్లలో తన ఫిట్‌నెస్, గ్లామర్‌ను ప్రదర్శిస్తూ తరచూ ఫోటోలు షేర్ చేస్తోంది. తాజాగా ప్రపంచ ప్రఖ్యాత పర్యాటక ప్రాంతమైన ఫ్రెంచ్ రివేరాలోని మోంటే కార్లో బీచ్‌లో టూ-పీస్ బికినీలో కనిపించిన వేదిక, తన కొత్త లుక్‌తో సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. సూర్యకిరణాల మధ్య సముద్ర తీరంలో దిగిన ఫోటోలను పంచుకుంటూ, "చల్లటి సముద్రపు నీటిలోకి అడుగుపెట్టిన తర్వాత ఎంతో ప్రశాంతంగా, తేలికగా అనిపిస్తోంది" అంటూ ఆసక్తికరమైన క్యాప్షన్ జోడించింది.

ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారగా, అభిమానులు "బాణం బ్యూటీ గ్లామర్ డోస్ పెంచేసింది" అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.





## ఎఫ్‌ఎంసీజీ, ఆటో షేర్ల దెబ్బ..

## భారీ నష్టాల్లో ముగిసిన మార్కెట్లు

- సోమవారం భారీ నష్టాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు
- 508 పాయింట్లు పతనమైన సెన్సెక్స్, 165 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- ఎఫ్‌ఎంసీజీ, పీఎస్‌యూ బ్యాంకింగ్, ఆటో రంగాల్లో తీవ్ర అమ్మకాల ఒత్తిడి
- నష్టాలను కొంతమేర నియంత్రించిన ఐటీ, మెటల్ షేర్ల లాభాలు
- ఆర్‌బీఐ పాలసీ, జీడీపీ డేటాపై తదుపరి దృష్టి సారించిన ఇన్వెస్టర్లు

**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాలతో ముగిశాయి. ఎఫ్‌ఎంసీజీ, పీఎస్‌యూ బ్యాంకింగ్, ఆటో, రియల్టీ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో సూచీలు కుదేలయ్యాయి. మరోవైపు, అమెరికా-ఇరాన్ మధ్య దౌత్యపరమైన పరిణామాలను ఇన్వెస్టర్లు నిశితంగా గమనిస్తున్నారు.

ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 508.40 పాయింట్లు నష్టపోయి 74,267.34 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 165.15 పాయింట్ల పతనంతో 23,382.60 వద్ద ముగిసింది.

బ్రాడర్ మార్కెట్లలోనూ అమ్మకాల ఒత్తిడి కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 1.45 శాతం తగ్గగా, స్మాల్‌క్యాప్ 0.88 శాతం నష్టపోయింది. నిఫ్టీలో హిందుస్థాన్ యూనిలీవర్, శ్రీరామ్ ఫైనాన్స్, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, ఐటీసీ, ఎన్టీపీసీ షేర్లు ప్రధాన నష్టాల్లో ఉన్నాయి. సెన్సెక్స్ స్టాక్స్‌లో హిందుస్థాన్ యూనిలీవర్, ఐటీసీ, ఎన్టీపీసీ, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ 2.83 శాతం వరకు నష్టపోయాయి.

అయితే, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్ వంటి ఐటీ షేర్లు లాభపడటంతో సూచీల పతనం కొంతమేర పరిమితమైంది. సాంకేతిక విశ్లేషకుల ప్రకారం, నిఫ్టీ 23,500 స్థాయిని కోల్పోవడంతో సమీప భవిష్యత్తులో బలహీనపడింది. తక్షణ నిరోధకం 23,500 వద్ద, బలమైన నిరోధకం 23,600-23,750 జోన్‌లో ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. దిగువన 23,300-23,250 స్థాయి తదుపరి కీలక మద్దతుగా పనిచేయవచ్చని నిపుణులు అభిప్రాయపడ్డారు.

రాబోయే ఆర్‌బీఐ పాలసీ నిర్ణయాలు, జీడీపీ గణాంకాలు మార్కెట్ గతిని నిర్దేశిస్తాయని వారు పేర్కొన్నారు.

# ఆండీ 'ఫ్లవర్' అనుకుంటిరా... ఫైర్

- ఆర్సీబీకి 2 టైటిళ్లు తెచ్చిన తెరవెనుక హీరో
- వరుసగా రెండోసారి ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు
- కోచ్ ఆండీ ఫ్లవర్ వ్యూహాలతోనే ఆర్సీబీకి రెండు టైటిళ్లు సాధ్యం
- స్టార్ల సంస్కృతి నుంచి టీమ్ గేమ్‌కు ప్రాధాన్యత ఇవ్వడంతో మారిన ఫలితాలు
- భువనేశ్వర్ వంటి అనుభవజ్ఞులు, రసిఖ్ సలామ్ వంటి యువ ఆటగాళ్లతో పటిష్టమైన జట్టు
- ఫ్లవర్ అత్యుత్తమ కోచ్ అని కొనియాడిన కెప్టెన్ రజత్ పాటిదార్



**స్పోర్ట్స్ (ప్రజా ప్రతిభ):** "ఈ సాలా కప్ నమదే"... ప్రతి ఐపీఎల్ సీజన్‌లో వినిపించే నినాదం. కానీ దశాబ్దానికి పైగా ఆ నినాదం మాటలకే పరిమితమైంది. విరాట్ కోహ్లీ, ఏబీ డివిలియర్స్, క్రిస్ గేల్ వంటి ప్రపంచ స్థాయి ఆటగాళ్లు ఉన్నప్పటికీ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) అభిమానులకు నిరాశే మిగిలింది. అలాంటి జట్టు ఇప్పుడు వరుసగా రెండుసార్లు (2025, 2026) ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిచిందంటే, దాని వెనుక ఉన్నది ఒకే ఒక్క పేరు... ఆండీ ఫ్లవర్! పేరులో 'ఫ్లవర్' (పువ్వు) ఉన్నా, అతను చేసింది మాత్రం పెను విధ్వంసం. ఆర్సీబీ తలరాతను మార్చేసిన నిశ్శబ్ద విప్లవకారుడు అతడు.

ఈ జింబాబ్వే మాజీ క్రికెటర్ ఆగస్టు 2023లో హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టే నాటికి ఆర్సీబీ పరిస్థితి వేరు. వ్యక్తిగత ప్రతిభకు, స్టార్ డమ్‌కు ప్రాధాన్యత ఇచ్చే జట్టుగా పేరుంది. కాగితంపై బలంగా ఉన్నా మైదానంలో ఫలితాలు రాబట్టలేకపోయింది. ఈ సంస్కృతిని మార్చడమే ఫ్లవర్ తన మొదటి లక్ష్యంగా పెట్టుకున్నాడు. స్టార్ ఆటగాళ్ల కన్నా, జట్టుగా గెలవడం ముఖ్యమని చాటిచెప్పాడు. టీమ్ స్ట్రక్చర్, సమష్టితత్వం, జట్టు సంస్కృతిపై దృష్టి సారించాడు.

ఆయన మార్పులు మాటలతో కాదు, చేతలతో మొదలయ్యాయి. ఏళ్ల తరబడి ఆర్సీబీని వేధిస్తున్న బలహీనమైన బౌలింగ్ విభాగాన్ని పటిష్ఠం చేయడంపై దృష్టి పెట్టాడు. 2025 వేలానికి ముందు రూ.10.75 కోట్లకు అనుభవజ్ఞుడైన భువనేశ్వర్ కుమార్‌ను జట్టులోకి తీసుకురావడం ఒక వ్యూహాత్మక ఎత్తుగడ. ఆ నమ్మకాన్ని నిలబెడుతూ భువీ గత రెండు సీజన్లలో 45 వికెట్లు పడగొట్టి జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అదే సమయంలో, రసిఖ్ సలామ్ ధార్ వంటి యువ ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాడు. 2026 సీజన్‌లో రసిఖ్ 19 వికెట్లతో సత్తా చాటాడు. ఫ్లవర్ హయాంలో తుది జట్టులో ఉన్న వారికే కాకుండా, బెంచ్‌పై ఉన్న ఆటగాళ్లకు కూడా సమాన ప్రాధాన్యత లభించింది.

ఈ మార్పుల గురించి కెప్టెన్ రజత్ పటీదార్ మాటల్లోనే వినాలి. "నేను ఆడిన ఐపీఎల్ సీజన్లలో ఆండీ ఫ్లవర్ అత్యుత్తమ కోచ్. అతడు ప్రతి ఆటగాడితో వ్యక్తిగతంగా సమయం గడుపుతాడు. ఆడేవారైనా, బెంచ్‌లో ఉన్నవారైనా అందరినీ సమానంగా చూస్తాడు. యువ ఆటగాళ్లకు స్పష్టతనిచ్చి, వారిలో ఆత్మవిశ్వాసం నింపడంలో అతడికి అతడే సాటి" అని ఫ్లవర్ పై ప్రశంసలు కురిపించాడు.





గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఫైనల్‌లో 156 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి ఆర్సీబీ ఐదు వికెట్ల తేడాతో గెలిచింది. విరాట్ కోహ్లీ (75 నాటౌట్) తన అనుభవాన్ని చూపిస్తూ జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఆటగాళ్లు మైదానంలో మెరిసినప్పటికీ, తెరవెనుక ఉండి ఈ విజయానికి వ్యూహరచన చేసింది మాత్రం ఆండీ ఫ్లవరే.

ఇంగ్లండ్‌కు యాషెస్, టీ20 ప్రపంచకప్ అందించిన ఘనత, ప్రపంచవ్యాప్తంగా వివిధ ఫ్రాంచైజీ లీగ్‌లలో విజయవంతమైన కోచ్‌గా ఫ్లవర్ ట్రాక్ రికార్డే ఆర్సీబీ యాజమాన్యం అతడిపై నమ్మకం ఉంచేలా చేసింది. ఆ నమ్మకాన్ని వరుసగా రెండు టైటిళ్లు అందించి నిలబెట్టుకున్నాడు. దీంతో, ఆర్సీబీ ఇప్పుడు ఒక సాధారణ జట్టు కాదు... అది ఫ్లవర్ తీర్చిదిద్దిన ఛాంపియన్ల సైన్యం..! 2027లో హ్యాట్రిక్ టైటిల్ సాధించి, ఐపీఎల్ చరిత్రలోనే ఈ ఘనత సాధించిన మొదటి జట్టుగా నిలవాలని ఆర్సీబీ ఉవ్విళ్లూరుతోంది.

అన్నట్టు... ఆదివారం రాత్రి ఆర్సీబీ ఫైనల్ లో విజయం సాధించాక... టీమ్ మెంబర్స్ ఐస్ బాక్స్ లో ఉన్న ఐస్ క్యూబ్స్ ను ఆండ్లీ ఫ్లవర్ నెత్తిన గుమ్మరించి సెలబ్రేట్ చేసుకోవడం విశేషం.

### ఆండీ ఫ్లవర్: గణాంకాల్లో జింబాబ్వే క్రికెట్ దిగ్గజం

జింబాబ్వే క్రికెట్ చరిత్రలోనే కాకుండా ప్రపంచ క్రికెట్‌లోనూ తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న దిగ్గజ ఆటగాడు ఆండీ ఫ్లవర్. ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్‌గా, నమ్మకమైన వికెట్ కీపర్‌గా దశాబ్దానికి పైగా క్రికెట్ ప్రపంచాన్ని శాసించాడు. అతని కెరీర్ గణాంకాలే ఇందుకు నిదర్శనం.

టెస్ట్ క్రికెట్‌లో ఆండీ ఫ్లవర్ ప్రదర్శన అద్భుతం. కేవలం 63 మ్యాచ్‌లలో 51.54 అనే అసాధారణ సగటుతో 4794 పరుగులు సాధించాడు. ఇందులో 12 సెంచరీలు, 27 అర్ధ సెంచరీలు ఉన్నాయి. అతని అత్యధిక స్కోరు 232 నాటౌట్. వికెట్ కీపర్‌గా కూడా టెస్టుల్లో 151 క్యాచ్‌లు, 9 స్టంపింగ్‌లతో రాణించాడు.

వన్డే ఫార్మాట్‌లోనూ ఫ్లవర్ తనదైన ముద్ర వేశాడు. 213 వన్డే మ్యాచ్‌లు ఆడి 35.34 సగటుతో 6786 పరుగులు చేశాడు. ఇందులో 4 సెంచరీలు, 55 అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఈ ఫార్మాట్‌లో వికెట్ల వెనుక 141 క్యాచ్‌లు, 32 స్టంపింగ్‌లతో జట్టుకు అండగా నిలిచాడు.

అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు ఫస్ట్-క్లాస్, లిస్ట్-ఎ మ్యాచ్‌లలోనూ ఫ్లవర్ పరుగుల వరద పారించాడు. ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో 16 వేలకు పైగా, లిస్ట్-ఎ లో 12 వేలకు పైగా పరుగులు సాధించి తన నిలకడను చాటుకున్నాడు. తన అద్భుతమైన బ్యాటింగ్, వికెట్ కీపింగ్ నైపుణ్యాలతో ఆండీ ఫ్లవర్ క్రికెట్ చరిత్రలో మేటి వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్‌లలో ఒకడిగా చిరస్థాయిగా నిలిచిపోయాడు.


Printed published and own by him Dr. kongarapu Ganapathi, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341